ప్రజాశక్తి

ఆదివారం 10 మార్చి 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

నేడు సిద్ధం సభ

- అద్దంకి సమీపంలో జాతీయరహదారి పక్కనే వేదిక
- నియోజకవర్గాల నుంచి భారీగా జనం తరలింపే లక్ష్యం
- భారీగా వాహనాలు..బస్సులు..
- వెళ్లే వాళ్లకు డబ్బులు కూడా.!

సిద్ధం సభ కోసం ఏర్పాటుచేసిన వేదిక

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో, బాపట్ల జిల్లా

సిద్ధం పేరుతో వైసిపి గత పది రోజులుగా చేస్తున్న హడావుడి అంతా ఇంతా కాదు. 15 లక్షల మందిని తరలించడానికి ప్రణాళికలు రూపొందించినట్లు పార్టీ అగ్ర నేతలు విజయసాయిరెడ్డి తదితరులు చెబుతున్నారు. అద్దంకి నియోజకవర్గంలో కోరిశపాడు సమీపంలో జాతీయరహదారిపై ఈ సభకు ఏర్పాట్లు చేశారు. సిఎం జగన్ పాల్గొని కీలక ప్రసంగం ▸ 2లో

అనర్హులకూ ఇళ్ల పట్టాలిచ్చారు..: దామచర్ల 8లో



మాట్లాడుతున్న రమాదేవి

రైతుల గోడు పట్టని ప్రభుత్వం.. 8లో

11న ఎస్‌బిఐ ఎదుట నిరసనలు

సిపిఎం పిలుపు 8లో



నేడు సిద్ధం సభ

(మొదటిపేజీ తరువాయి)

చేసే సభగా భావిస్తున్నారు. రాజకీయంగా పొత్తులు, కొత్త వ్యూహాలు తెరపైకి వచ్చిన నేపథ్యంలో వీటిపై సిఎం జగన్ స్పందించి మాట్లాడతారని భావిస్తున్నారు. అక్కడ సుమారు 200 ఎకరాలకు పైగా పంట పొలాలను చదును చేసి సభకు సన్నాహాలు చేస్తున్నారు. నిత్యం పార్టీ నేతలు అక్కడకు వెళ్లి ఏర్పాట్లు పరిశీలించారు. వాస్త వానికి సభా వేదికతో పాటు అన్ని ఏర్పాట్ల పనులన్నింటినీ కంపెనీలకు కాంట్రాక్టు ఇచ్చేశారు. అన్నీ వాళ్లే చూస్తున్నారు. నేతల పాత్ర ఏమీలేదు. కేవలం హడావుడిగా అక్కడకు వెళ్ల డం.. మీడియాతో మాట్లాడటమే.. దీనిపై భారీగా ప్రచారాలు కూడా చేసుకుంటున్నారు. 15 లక్షల మందిని తరలించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అంత మంది అక్కడకు వెళ్లగలరా? అక్కడ గ్రౌండ్‌లో ఎంత మంది పడతారు? అనేదీ ఆలోచించకుండా ప్రచారాలు చేసుకుంటున్నారు. ఇన్ని లక్షల మంది ఒకచోట ఎప్పుడూ చేరినట్లు చరిత్రలో లేదు. ఇదంతా ఎన్నికల కోసం సాగుతున్న వ్యూహమే.. ప్రతి నియోజకవర్గం నుంచి పాతిక వేల మందిని తరలించాలని భావిస్తున్నారు. సగానికి పైగా ఆర్టీసీ బస్సులను అద్దెకు తీసుకున్నారు. ప్రైవేటు వాహనాలను పెడుతున్నారు. అన్ని నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలకు ఎంతమందిని తీసుకురావాలి? ఎన్ని వాహనాలు పెట్టాలనే దానిపై ఈ పాటికే దిశానిర్దేశం చేశారు. వందల సంఖ్యలో వాహనాలు పెడుతున్నారు. బస్సు ఎక్కే వాళ్లకూ డబ్బులు ఇవ్వాలని నిర్ణయించారు. రోజువారీ కూలీలు చేసుకునే వాళ్లను భారీగా తరలించాలనుకుంటున్నారు. బస్సు ఎక్కేవాళ్లకు అక్కడే డబ్బులు ఇవ్వనున్నారు. ఇందుకోసం ఒక్కొక్కరికి రూ.500 ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. తిండి కూడా ఏర్పాటు చేస్తున్నారు. వాలంటీర్లను వినియోగించుకుంటున్నారు. వైసిపి ప్రజాప్రతినిధులు అందరూ సమీకరణ పనిలోనే ఉన్నారు. వార్డుల నుంచి పథకాలు పొందే వాళ్లను ఏదో రకంగా భయపెట్టి తరలించాలని భావిస్తున్నారు. స్వచ్ఛందంగా వెళ్లాలంటే పార్టీ అభిమానులు, నాయకులు తప్ప జనం అంతగా ఆసక్తి చూపరు. అందుకే విధిగా తరలింపు కార్యక్రమాన్ని తీసుకున్నారు. ఇన్‌ఛార్జిలు అందరికీ పరీక్ష పెట్టారు. జనాన్ని తీసుకురావాలని గట్టిగా ఆదేశించారు. నానా అవస్థలు పడుతున్నారు. జనాన్ని తీసుకురావడమే ఎజెండాగా ఉంది. ఇక ముందుగానే అన్ని రకాల ప్రలోభాలూ నడుస్తున్నాయి. ముందే మొదలయ్యాయి. గతంలో ఎన్నికల సమయంలో అదీ పోలింగుకు రెండు, మూడు రోజుల ముందే పంపిణీలు, ప్రలోభాలకు తెర లేపేవాళ్లు. ఇప్పుడు ముందుగానే నడుస్తున్నాయి. సన్మానాల పేరుతో వాలంటీర్లకు కానుకలు ఇచ్చారు. ఒంగోలులో ఇళ్లపట్టాలతో పాటు చీర, షర్ట్, ఫ్యాంట్ ఇచ్చారు. మహిళా దినోత్సవం రోజున మహిళలకు కుక్కర్లు వంటివి అందజేశారు. తమిళనాడులో మాదిరిగా ఇక్కడకూ కుక్కర్లు వంటివి భారీగా వచ్చాయి. లారీలకు లారీలు దించుతున్నారు. ప్రలోభాలు జోరుగా సాగుతున్నాయి. భారీగా జన సమీకరణపై దృష్టి సారించినందున రాకపోకలు పెద్దఎత్తున స్తంభించే అవకాశం ఉన్నందున పోలీసులూ భారీ బందోబస్తుతో పాటు ట్రాఫిక్ మళ్లింపు, ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించారు. సభకు వచ్చే వాహనాలపై దృష్టి సారించారు. జాతీయరహదారిపై రాకపోకలు భారీగా నిలిచే అవకాశాలున్నాయి. పోలీసులు అన్నింటికన్నా జనం ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

రంజాన్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్: ఒంగోలు నగరంలోని టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ముస్లిం సోదరుల రంజాన్ మాసపు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం జరిగింది. కార్యక్రమంలో ఒంగోలు మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావు, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరించి అందజేశారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దామచర్ల

సిద్ధం సభను విజయవంతం చేయండి

వైసిపి కనిగిరి ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దద్దాల నారాయణ

ప్రజాశక్తి-కనిగిరి

వేందరవెంట్లలో ఆదివారం జరిగే సిద్ధం సభకు సంబంధించి నియోజకవర్గ ఆరు మండలాల వైసీపీ శ్రేణులతో సమావేశాన్ని వైసిపి ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ శనివారం కనిగిరి వైసీపీ కార్యాలయంలో నిర్వహించారు. సిద్ధం సభకు సంబంధించి కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. నియోజకవర్గంలోని 6 మండలాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు వైసీపీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా బోయపాలెం కు చెందిన కొంతమంది వైసీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి, ఎంపీపీ దంతులూరు ప్రకాశం, జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHIT'S AT NARASARAOPET.
Dispute No.19/2023

Between:-
M/S LAKSHMI TULASI CHIT FUND PVT LTD. NARASARAOPET, REP BY ITS FORE MAN/BRANCH MANAGER.
... Petitioner/Disputant
AND
Bodepudi Ramesh Babu & Others
..... Respondents/Opponents.

To,
Respondents/Opponents No.
1)Bodepudi Ramesh Babu (age 40y) S/o Rama Rao,Occ: Bussiness, D.No:4-1149-23,Gandi Nagar,2nd lane,Manjunadha Venture,Darsi, Prakasam Dist-523247.
2)Bodepudi Bharathi (age 37y) W/o Ramesh Babu, Occ: Bussiness, D.No:4-1149-23, GandiNagar, 2nd lane, Manjunadha Venture,Darsi, Prakasam Dist-523247.

పై నెంబర్ పిటిషన్ నందు 1 మరియు 2 వ రెస్పాండెంట్లు అయిన మీకు పై పిటిషన్ లో శ్రీ కోర్టు వారి ద్వారా పలుమార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది ఏమనగా పై పిటిషన్ లో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల ది.16-03-2024 న ఉదయం 10:30 గం.ని లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు.

P.Chakrapani,
Advocate for Petitioner/Disputant
NARASARAOPET.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A.No.632/2019
A.S.No. /2019

ముక్కు వెంకటేశ్వర రెడ్డి – పిటిషనర్ / అప్పిలెంట్
Vs
అల్లు తిరుపతమ్మ
మరియు ఇతరులు – రెస్పాండెంట్స్

To,
R5. **తప్పెట్ల సుబ్బయ్య,** తండ్రి **కోటయ్య,** వ్యవసాయం, సందరం గ్రామం, దొనకొండ మండలం, ప్రకాశం జిల్లా. ఎ.పి.
R6. **దమ్ము కనకమ్మ,** భర్త **శ్రీను,** వ్యవసాయం, విప్పర్ల గ్రామం, రొంపిచర్ల మండలం, ప్రకాశం జిల్లా. ఎ.పి.

పై నెంబరులో పిటిషనర్/అప్పిలెంట్ మీ మీద (U/s. 5 of Limitation Act) పిటీషన్ పరిహారముల నిమిత్తం పిటీషన్ దాఖలు చేసినందుకు మీకు నోటీసు నిమిత్తం **తేది: 11-03-2024** కి వాయిదా వేసియున్నారు. వాయిదారోజు **ఉదయం గం॥10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా: 11-03-2024
కందుకూరు

వై.సాంబశివరావు
పిటిషనర్ / అప్పిలెంట్ తరపు అడ్వకేట్

శ్రీ దర్శి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No.15/2022
O.S.NO.2/2020

కొమ్మినేని నరసింహారావు .... డి.హెచ్.ఆర్/వాది
Vs
గరిక ముక్కల విజయచంద్ర కుమార్
... జె.డి.ఆర్/ప్రతివాది

JPR: గరిక ముక్కల విజయచంద్రకుమార్
తండ్రి వెంకటేశ్వర్లు,
R/o ఇంటి నెంబర్: 8-95,త్రోవగుంట గ్రామం, ఒంగోలు మండలం,ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో పిటీషనరు పిటిషను పరిహారం కోరుచూ, మీపై కోర్టులో పిటీషను దాఖలు చేసినందునసదరు పిటిషనులో మీరు పై కోర్టులో తేదీ:14-03-2024 హాజరై మీ ఆక్షేపణలు తెలియపరుచు కొనవలసినది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచటమైనది.

వాయిదా తేది : 14-03-2024
// కోర్ట్ వారి ఉత్తర్వులతో //

ఇట్లు
వేరేసి రమణారెడ్డి,
DHR తరుపు న్యాయవాది,
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్ : 9441275441.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHIT'S AT NARASARAOPET.
Dispute No.124/2023

Between:-
M/S LAKSHMI TULASI CHIT FUND PVT LTD. NARASARAOPET, REP BY ITS FORE MAN/BRANCH MANAGER.
... Petitioner/Disputant
AND
Nandipati Ravindra Kumar, And Others
..... Respondents/Opponents

To,
Respondents/Opponents No. 3)
Attluri Prashanth Raju (age 40y),
S/o Salmanraj,Occ: Office Subordinate,,D.no:1-607/9,Kesava raju Kunta, Ongole, Prakasam (Dist).

పై నెంబర్ పిటిషన్ నందు 3వ రెస్పాండెంట్ అయిన మీకు పై పిటిషన్ లో శ్రీ కోర్టు వారి ద్వారా పలుమార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది ఏమనగా పై పిటిషన్ లో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల ది.16-03-2024 న ఉదయం 10:30 గం.ని లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు.

P.Chakrapani,
Advocate for Petitioner/Disputant
NARASARAOPET.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHIT'S AT NARASARAOPET.
Dispute No.120/2023

Between:-
M/S LAKSHMI TULASI CHIT FUND PVT LTD. NARASARAOPET, REP BY ITS FORE MAN/BRANCH MANAGER.
... Petitioner/Disputant
AND
Kondapalli Naga Venkata Aliya, And Others .. Respondents/Opponents.

To,
Respondents/Opponents No.
3) Garlapati Prasad,S/o Israilu, D.No:3-76, SC COLONY ,Bhumanapalle, Mangina pudi, Donakonda,Prakasam (Dist)-5

పై నెంబర్ పిటిషన్ నందు 3వ రెస్పాండెంట్ అయిన మీకు పై పిటిషన్ లో శ్రీ కోర్టు వారి ద్వారా పలుమార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది ఏమనగా పై పిటిషన్ లో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల ది.16-03-2024 న ఉదయం 10:30 గం.ని లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు.

P.Chakrapani,
Advocate for Petitioner/Disputant
NARASARAOPET.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHIT'S AT NARASARAOPET.
Dispute No.113/2023

Between:-
M/S LAKSHMI TULASI CHIT FUND PVT LTD. NARASARAOPET, REP BY ITS FORE MAN/BRANCH MANAGER.
.... Petitioner/Disputant
AND
Gunji Venkateswarlu, & Others
... Respondents/Opponents

To,
Respondents/Opponents No.2
Cheekati Ajay Kumar (age 33y),
S/o Venkata Subbaiah, Occ:Lecturer,
D.No:14-20, Papireddy palli,
Nandanavanam, Prakasam-523228.

పై నెంబర్ పిటిషన్ నందు 2వ రెస్పాండెంట్ అయిన మీకు పై పిటిషన్ లో శ్రీ కోర్టు వారి ద్వారా పలుమార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియ జేయడమైనది ఏమనగా పై పిటిషన్ లో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల ది.16-03-2024 న ఉదయం 10:30 గం.ని లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు.

P.Chakrapani,
Advocate for Petitioner/Disputant
NARASARAOPET.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHIT'S AT NARASARAOPET.
Dispute No.123/2023

Between:-
M/S LAKSHMI TULASI CHIT FUND PVT LTD. NARASARAOPET, REP BY ITS FORE MAN/BRANCH MANAGER.
... Petitioner/Disputant
AND
Shaik Dastagiri, And Others
.... Respondents/Opponents

To,
Respondents/Opponents No.4)
Tatikonda Srinivasa Rao, (age 53y),
S/o Venkata Krishnaiah,Occ:L.M,
D.No:17-53, Dwaraka Nagar,Addanki,
Bapatla (Dist) -523201.

పై నెంబర్ పిటిషన్ నందు 4 వ రెస్పాండెంట్ అయిన మీకు పై పిటిషన్ లో శ్రీ కోర్టు వారి ద్వారా పలుమార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది ఏమనగా పై పిటిషన్ లో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల ది.16-03-2024 న ఉదయం 10:30 గం.ని లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు.

P.Chakrapani,
Advocate for Petitioner/Disputant
NARASARAOPET.

CHANGE OF NAME

I, **T.S.S.V.V. ANJENEYA PRASAD** (Old Name), S/o. **THAMMANABOYINA SUBBARAO**, resident at Kummari Palem Street, Pelluru (P), Ongole (M), Prakasam Dist, Andhra Pradesh - 523272. Have changed my name from **T.S.S.V.V. ANJENEYA PRASAD** (Old Name) to **THAMMANABOYINA PRASAD** (New Name) for all further purpose, vide affidavit was before public notary dated 07-03-2024.

NAME CHANGE

My name is SURI PEDDA SOWRI .alliase "SHOWRAIAH SURE" my Adhar Number is:- 254273706008 my EXIDE LIFE INSURANCE POLICY NO:- 1849170 Both "SHOWRAIAH SURE" and "SURI PEDDA SOWRI" refers to me only

---

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
E.A.No. 188/2023
E.A.No. 11/2023
E.A.No. 182/2022
E.P.No. 33/2015
O.S.No. 136/2003

Pokuri Bala Krishna,
and another - Petitioner / Claimants
Vs
Chinde Venkateswarlu, and others
- Respondents/ Auction Purchaser
DHR & JDR Proposed Parties /
LRS of 3rd Respondent

To,
R4. **బొల్లి మహాలక్ష్మమ్మ,** భర్త లేట్ **మల్యాద్రి,** గృహిణి, డోర్ నెం.1-44A, పుట్టంనాయునిపల్లి గ్రామం, లక్ష్మీ నరసాపురం పోస్టు, పామూరు మండలం, ప్రకాశం జిల్లా, ఎ.పి.,
R5. **బొల్లి వెంకట లక్ష్మీ నరశింహారావు,** తండ్రి లేట్ **మల్యాద్రి,** కాంట్రాక్టర్ / వ్యవసాయం, డోర్ నెం.1-44A, పుట్టంనాయునిపల్లి గ్రామం, లక్ష్మీ నరసాపురం పోస్టు, పామూరు మండలం, ప్రకాశం జిల్లా, ఎ.పి.,

పై నెంబరు పిటిషనర్స్ / క్లయిమెంట్స్ మీ మీద పిటీషన్ పరిహారముల నిమిత్తం పిటిషన్ (U/o.22 R-3 & 4, R/w Section 151 Of C.P.C) దాఖలు చేసినందున మీకు నోటీసు నిమిత్తం **తేది: 11-03-2024** కి వాయిదా వేసియున్నారు. వాయిదారోజు **ఉదయం గం॥10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా: 11-03-2024
కందుకూరు

వై.సాంబశివరావు
పిటిషనర్స్ / క్లయిమెంట్స్ తరపు అడ్వకేట్.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
E.A.No. 132/2023
E.A.No. 10/2023
E.A.No. 182/2022
E.P.No. 33/2015
O.S.No. 136/2003

Pokuri Bala Krishna,
and another - Petitioner / Claimants
Vs
Chinde Venkateswarlu, and others
- Respondents/ Auction Purchaser
DHR & JDR Proposed Parties /
LRS of 3rd Respondent

To,
R4. **బొల్లి మహాలక్ష్మమ్మ,** భర్త లేట్ **మల్యాద్రి,** గృహిణి, డోర్ నెం.1-44A, పుట్టంనాయునిపల్లి గ్రామం, లక్ష్మీ నరసాపురం పోస్టు, పామూరు మండలం, ప్రకాశం జిల్లా, ఎ.పి.,
R5. **బొల్లి వెంకట లక్ష్మీ నరశింహారావు,** తండ్రి లేట్ **మల్యాద్రి,** కాంట్రాక్టర్ / వ్యవసాయం, డోర్ నెం.1-44A, పుట్టంనాయునిపల్లి గ్రామం, లక్ష్మీ నరసాపురం పోస్టు, పామూరు మండలం, ప్రకాశం జిల్లా, ఎ.పి.,

పై నెంబరున పిటిషనర్స్/ క్లయిమెంట్స్ మీ మీద పిటీషన్ పరిహారముల నిమిత్తం పిటిషన్ (U/o.22 R-3 & 4, R/w Section 151 Of C.P.C) దాఖలు చేసినందున మీకు నోటీసు నిమిత్తం **తేది: 11-03-2024** కి వాయిదా వేసియున్నారు. వాయిదారోజు **ఉదయం గం॥10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా: 11-03-2024
కందుకూరు

వై.సాంబశివరావు
పిటిషనర్స్ / క్లయిమెంట్స్ తరపు అడ్వకేట్.

అంగరంగ వైభవంగా నిమ్మేశ్వరుడి రథోత్సవం

ప్రజాశక్తి-పొదిలి

మహాశివరాత్రి సందర్భంగా స్థానిక పార్వతీ సమేత నిర్మామహేశ్వరస్వామి రథోత్సవం శనివారం కన్నుల పండువగా సాగింది. వేలాదిగా తరలివచ్చిన భారీ భక్త జనసందోహం మధ్య సాగిన రథోత్సవానికి జిల్లా నలుమూలల నుంచి భక్తులు వచ్చారు. శివాలయం నుంచి ప్రారంభమైన కార్యక్రమం చిన్న బస్టాండ్, ప్రధాన రహదారి, పెద్ద బస్టాండ్, రథం రోడ్డు మీదుగా తిరిగి శివాలయం వరకు సాగింది. నూతన రథ నిర్మాణ దాత ఆలయం మాజీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు రథసారథిగా వ్యవహరించారు. దేవస్థానం కమిటీ ఛైర్మన్ యక్కలి శేషగిరిరావు, ఉభయ దాతలు రథంపై ఉండి ముందుకు సాగించారు. రథోత్సవానికి వచ్చిన వైసిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, గిద్దలూరు శాసనసభ్యులు అన్నా వెంకట రాంబాబుకు ఆలయ అధికారులు, వైసిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. మార్కాపురం మాజీ శాసనసభ్యులు, టిడిపి ఇన్‌ఛార్జి కందుల నారాయణరెడ్డి, తెలుగుదేశం నాయకులు స్వామి వారిని దర్శించుకొన్నారు. మహాశివరాత్రి పండుగ సందర్భంగా శాశ్వత ఉభయ దాత, శాశ్వత రథ నిర్మాణదాత శివాలయ మాజీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరావు దంపతులను మారుతి టింబర్ డిపో నుంచి శివాలయం వరకు మేళతాళాలతో ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. అనంతరం మాజీ శాసనసభ్యులు కందుల

కిక్కిరిసిన భక్తుల మధ్య సాగుతున్న రథోత్సవం

నారాయణరెడ్డి దాతలు ఏర్పాటు చేసిన పలు అన్న వితరణ కేంద్రాలను, ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాలను ప్రారంభించారు. మహాశివరాత్రి రథోత్సవానికి వచ్చిన పొదిలి పరిసర ప్రాంత ప్రజలకు గునుపూడి బ్రదర్స్ ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హాజరై అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి గునుపూడి భాస్కర్, సీనియర్ నాయకులు కాటూరి వెంకట నారాయణబాబు (పెదబాబు), అవులురి యలమంద, కాటూరి నారాయణప్రతాప్(చిన్నబాబు), డాక్టర్ స్వర్ణ గీత, యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఎస్ఎం బాషా, యర్రమోతు వెంకటేశ్వర్లు, యర్రమోతు శ్రీనివాసులు, సామంతపూడి మణికంఠబాబు, వరికుంట్ల అనిల్, తాని కొండ వెంకట్రావు, కల్లూరు సోమయ్య, డేవిడ్, పొల్ల నరసింహారావు, ముని శ్రీనివాసులు, ముళ్ళ ఖుద్దూస్, రోళ్ల శ్రీను, ఎస్‌కె రసూల్, యాసిన్, తలమల పంతులు, లాయర్ షబ్బీర్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేలాది మందికి అన్నదానం

రథోత్సవం సందర్భంగా వేలాదిమందిగా వచ్చిన భక్తులకు పట్టణంలోని వందల సంఖ్యలో అన్నదాన కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి నాయకులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర డైరక్టర్లు కెవి రమణారెడ్డి, జూపల్లి ఏడుకొండలు, ఆలయ గాలిగోపురం నిర్మాణ దాత మాకినేని వెంకట రమణయ్య, మర్రిపూడి, కొనకనమిట్ల ఎంపిపిలు వాకా వెంకటరెడ్డి, మోరబోయిన మురళీకృష్ణ, మాజీ ఏఎంసీ ఛైర్మన్ గుజ్జుల రమణారెడ్డి, రథోత్సవంలో పాల్గొన్నారు. దర్శి డిఎస్‌పి అశోక్‌వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పొదిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునరావు పర్యవేక్షణలో ఎస్ఐ రామకోటయ్య ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు. పొదిలి సర్కిల్‌తో పాటు దర్శి, మర్రిపూడి, దొనకొండ పోలీస్ స్టేషన్‌ల సిబ్బంది పాల్గొన్నారు. పోలీసులు ముందు జాగ్రత్తగా తీసుకున్న ట్రాఫిక్ మళ్లింపు చర్యలు ఉత్సవం ప్రశాంతంగా జరిగేందుకు దోహదపడ్డాయి.

ఉద్యోగాలకు ఐదుగురు ఎంపిక

ప్రజాశక్తి-మార్కాపురం

స్థానిక సాధన డిగ్రీ కళాశాలలో ప్రముఖ సమాచార పంపిణీ సంస్థ 'లోకల్ యాప్ (బెహతర్ టెక్నాలజీ) సంస్థ' శనివారం నిర్వహించిన ఉద్యోగ నియామక ప్రక్రియలో ఐదుగురు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ తెలిపారు. టెలిసేల్స్ అసోసియేట్, ఫీల్డ్‌సేల్స్ కన్సల్టెంట స్థానాలకు సంబంధించిన ఉద్యోగాల కోసం జరిగిన నియామక ప్రక్రియకు బిటెక్, డిగ్రీ, ఎంబిఎ చదివిన విద్యార్థులు వినుకొండ, దోర్నాల, త్రిపురాంతకం, పొదిలి, దర్శి, గిద్దలూరు, మార్కాపురం ప్రాంతాల నుంచి అధికంగా పాల్గొన్నారు. రెండంచెల విధానంలో జరిగిన ముఖాముఖిలో భాగంగా తొలుత సంస్థ హెచ్‌ఆర్ ఎగ్జిక్యూటివ్ ఎస్ చెన్నయ్య అభ్యర్థుల వడపోత నిర్వహించారు. తుదిదశలో సంస్థ మేనేజర్ ఎన్ బ్రహ్మమురళి అభ్యర్థులకు ముఖాముఖి నిర్వహించి ఎంపిక చేశారు. తాడిపత్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆంగ్ల శాఖాధిపతులు డాక్టర్ ఎన్ విశ్వాసరావు పరిశీలకులుగా హాజరయ్యారు. ఈ నియామకంలో అభ్యర్థులు జి సుమతి, ఎస్ కౌసల్య, ఓ సాగర్‌కుమార్, పావని రవి, గుంటక

ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

భారతి ఎంపికయ్యారు. వీరు హైదరాబాద్ కేంద్రంగా విధులు నిర్వహించాలి. వీరికి నెలకు రూ.20 వేలు ప్రారంభ వేతనం ఉంటుంది. ఇఎస్ఐ, పిఎఫ్‌తో పాటు టిఎ, డిఎ వంటి సౌకర్యాలు కూడా ఉంటాయని ప్రతినిధులు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులను ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మధుసూదన్‌తో పాటు డైరెక్టర్లు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డి రాజగోపాల్‌రెడ్డి, ఎంవి కృష్ణారెడ్డి, విఆర్‌కె ప్రసాద్, డాక్టర్ వెన్నా కృష్ణారెడ్డి, జివిఎల్ రమేష్‌బాబు, వైస్ ప్రిన్సిపల్ పి శ్రీధర్‌కుమార్, క్యాంపస్ అండ్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ విభాగం సమన్వయకర్త కె పవన్‌కుమార్, పరిశోధన విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం శేషుకుమార్, కళాశాల ఇన్‌ఛార్జి డాక్టర్ పిఆర్‌కె ప్రసాద్, కంప్యూటర్ సైన్స్ ఉపన్యాసకులు ఎంవి రాఘవేంద్ర, జంతుశాస్త్ర ఉపన్యాసకులు సిహెచ్ రాజేష్‌లు అభినందించారు.

సిద్ధం సభను జయప్రదం చేయండి: బూచేపల్లి

ప్రజాశక్తి-కురిచేడు

ఈ నెల 10వ తేదీన జరిగే సిద్ధం సభను జయప్రదం చేయాలని వైసిపి దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం సాయంత్రం కురిచేడులోని

మాట్లాడుతున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి

వైసిపి కార్యాలయం వద్ద మండల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఇప్పటికి మూడు ప్రాంతాల్లో సిద్ధం సభలను జయప్రదంగా ముగించారని, ఆఖరి సిద్ధం సభ ఉమ్మడి ప్రకాశం జిల్లా మేదరమెట్ల వద్ద జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి 15 లక్షల మంది ప్రజలు హాజరయ్యే విధంగా ప్రణాళిక రూపొందించారని, అందులో భాగంగానే దర్శి నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు. కురిచేడు మండలం నుంచి 70 ఆర్‌టిసి బస్సులు, ఇతర వాహనాల ద్వారా పెద్దఎత్తున జన సమీకరణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ యన్నాబత్తుల సుబ్బయ్య, మండల సచివాలయ కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, మాజీ ఎంపిపి వీరగంధం కోటయ్య, మేరువ పిచ్చిరెడ్డి, వూట్ల వెంకటేశ్వర్లు, పడమర గంగవరం సర్పంచ్ కాసు భాస్కరరెడ్డి, కురిచేడు సర్పంచ్ కేశనపల్లి కృష్ణయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డేవిడ్‌రాజు

కాంగ్రెస్ పార్టీతోనే ప్రత్యేక హోదా సాధ్యం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

కాంగ్రెస్ పార్టీతోనే ప్రత్యేక హోదా సాధ్యమని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలపర్తి డేవిడ్‌రాజు అన్నారు. శనివారం యర్రగొండపాలెంలోని హనుమాన్ లాడ్జిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి, వైసీపీ పార్టీలు తోడు దొంగలేనన్నారు. ప్రత్యేక హోదా సాధించడంలో ఘోరంగా విఫలమైనట్లు తెలిపారు. వైఎస్ షర్మిలమ్మ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో పూర్వ వైభవం రానుందని తెలిపారు. త్వరలోనే వెలిగొండ ప్రాజెక్టును పరిశీలించేందుకు షర్మిలమ్మ వస్తుందని చెప్పారు. తన కుమారుడు విజేష్‌రాజుకు యర్రగొండపాలెం టిక్కెట్ ఇవ్వమని అధిష్టానాన్ని కోరినట్లు చెప్పారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పాలపర్తి విజేష్ రాజు మాట్లాడుతూ షర్మిలమ్మ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో అందరికి ఆమోదయోగ్యంగా ఉందన్నారు. రాహుల్ గాంధీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో కూడా దేశ స్థాయిలో అద్భుతంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పాలపర్తి విజేష్‌రాజు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దుగ్గెంపూడి బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి వేడుకల్లో భక్తుల ఇక్కట్లు

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో నిర్వహించిన వేడుకలలో భక్తులకు సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడాల్సివచ్చింది. శివరాత్రి వేడుకలలో భాగంగా శుక్రవారం రాత్రి నారాయణస్వామి ఆలయంలో శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి వారి కళ్యాణం, స్వామి వారి గ్రామోత్సవం, గండ దీపోత్సవం తదితర కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ట్రస్ట్ బోర్డు సిబ్బంది భక్తులకు సరైన వసతులు కల్పించడంలో విఫలమయ్యారు. తాగేందుకు నీళ్లు లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. షాపులలో 20 రూపాయల నీళ్ల బాటిల్‌ని 30 రూపాయలకు కొనుగోలు చేసి తాగాల్సిన పరిస్థితి ఏర్పడింది. తిరునాళ్ల సందర్భంగా ఏర్పాటు చేసిన పాట కచేరీ

పాట కచేరీ స్టేజీకి అతి సమీపంలో పార్క్ చేసి ఉన్న అధికారుల కార్లు

ప్రాంతంలో స్టేజీకి అతి సమీపంలో ఆలయ అధికారులు తమ కార్లను పార్కింగ్ చేయడంతో పాట కచేరీని వీక్షించే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. స్టేజీకి ఎడమవైపు ఉన్న గుంతపై మూత వేయకపోవడంతో పలువురు భక్తులు ఆ గుంతలో పడినట్లు చెప్పారు. గండ దీపోత్సవం కార్యక్రమం ఉందంటూ శుక్రవారం రాత్రి దాదాపు రెండు గంటల పాటు స్వామి వారి దర్శనం నిలిపివేయడంతో భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. అనేక పర్యాయాలు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో మహిళా భక్తులు భయాందోళన చెందారు.

అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న మంత్రి నాగార్జున

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని ఎం వేములపాడు గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి పనులను రాష్ట్ర మంత్రి, నియోజకవర్గ సమన్వయకర్త డాక్టరు మేరుగు నాగార్జున శుక్రవారం రాత్రి ప్రారంభించారు. గ్రామంలో 4 కోట్ల 50 లక్షల రూపాయలతో జరిగిన అభివృద్ధి పనుల్లో భాగంగా సిమెంట్ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ కాలువల నిర్మాణం, వాటర్ ట్యాంక్‌లను మంత్రి డాక్టర్ మేరుగు నాగార్జున ప్రారంభించారు. కార్యక్రమంలో వైసీపి మండల అధ్యక్షుడు దుంపా చెంచిరెడ్డి, స్థానిక నాయకులు మండవ వెంకటనారాయణ, ఎంపిపి బుడంగుంట విజయ నాగేశ్వరావు, సర్పంచ్ ఈ విజయలక్ష్మి, వైస్ ఎంపీపీలు మండవ సులోచన, తన్నీరు రాగమ్మ, సచివాలయ కన్వీనర్లు మండవ వెంకటనారాయణ, సవలం మాధవరావు, కాకుమాను హెూగ్లా దేవి, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వైసీపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

దేవస్థానంలో 'ఉగ్ర' పూజలు

ప్రజాశక్తి-వెలిగండ్ల: వెలిగండ్ల మండలం కవ్వంపాడు గ్రామంలో శ్రీఅక్కమ్మ పేరంటాలు తిరునాళ్ల సందర్భంగా శనివారం కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వారు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, వెలిగండ్ల ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వరరెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, మోటాటి వెంకట సుబ్బారెడ్డి, కొండు విజయభాస్కర్‌రెడ్డి, కేసరి రమణారెడ్డి, గుంటక జయరామిరెడ్డి, ముక్కు వెంకట శ్రీరాములురెడ్డి, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, తీట్ల లక్ష్మీనారాయణ, సంపతి రాజగోపాల్, పెరుగు శివనారాయణ, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

'జగన్ మోసగాడు..'

ఆవేశంలో తడబడిన అన్నా

ప్రజాశక్తి-పొదిలి: మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం రాత్రి పట్టణంలోని శివాలయం ఆవరణలో వైసిపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేదికపై మార్కాపురం వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, గిద్దలూరు శాసనసభ్యులు అన్నా వెంకట రాంబాబు ప్రతిపక్ష టిడిపిని తిట్టే కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను తిట్టేశాడు. చంద్రబాబు మోసగాడు.. అంటూ రకరకాల పదజాలంతో ఆవేశంగా మాట్లాడుతున్న ఆయన తడబడి జగన్ మోసగాడు అంటూ తిట్టేశాడు. ప్రజలు గమనించేలోగా తేరుకుని వెంటనే సరిచేసుకుని చంద్రబాబును, లోకేష్‌ను, టిడిపిని ఏకిపారేశాడు. మహాశివరాత్రి కార్యక్రమంలో ఇలా ఆవేశపూరితంగా జగన్‌ను పొగడడం, ప్రతిపక్షాన్ని తిట్టడం ఏమిటని భక్తులు విస్తుపోయారు.

సభ జయప్రదానికి సిద్ధం

ప్రజాశక్తి-గిద్దలూరు: బాపట్ల జిల్లా మేదరమెట్ల వద్ద ఈ నెల 10వ తేదీన ఆదివారం జరగనున్న సిద్ధం సభను జయప్రదం చేయడానికి వైసీపీ గిద్దలూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, సిద్ధంగా ఉన్నారని గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయ కర్త, మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి అన్నారు. అలాగే ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయ కురుక్షేత్రంలో తోడేళ్ల గుంపును ఎదుర్కొనేందుకు, పేదలకు, పెత్తందారులకు మధ్య జరిగే ఎన్నికల యుద్ధంలో సీఎం జగన్ పక్షాన ప్రతి ఒక్కరూ నిలవాలని ఆయన కోరారు. నియోజకవర్గం నుంచి 20,000 మంది కార్యకర్తలు అభిమానులతో, భారీ జనసంద్రంతో సిద్ధం సభకు వెళ్లడానికి తామంతా సిద్ధం అయినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

శ్రీరామమూర్తి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఏలూరి

శ్రీరామమూర్తికి నివాళి

ప్రజాశక్తి -యద్దనపూడి

యద్దనపూడి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు కనపర్తి నాగేశ్వరావు తండ్రి కనపర్తి శ్రీరామమూర్తి పెద్దకర్మ కార్యక్రమానికి ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు హాజరయ్యారు. రామమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఎంఎల్ఎ వెంట టిడిపి నాయకులు సలగల రాజశేఖర్, రావిపాటి సీతయ్య ఉన్నారు.

సిద్ధం సభ ఏర్పాట్లు పరిశీలిస్తున్న బలరామకృష్ణమూర్తి

సిద్ధం సభ ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - చీరాల

కొరిశపాడు మండలం పిచికలగుడిపాడు దగ్గర సిద్ధం సభ ఏర్పాట్లను చీరాల తాజా మాజీ ఎంఎల్ఎ కరణం బలరామ కృష్ణమూర్తి, ఎమ్మెల్సీ, సిఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలశిల రఘురాం, వైసిపి అద్దంకి ఇంచార్జ్ పానెం హనిమిరెడ్డితో కలిసి పర్యవేక్షించారు. హెలిప్యాడ్, సభా ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, భద్రతా ఏర్పాట్లను ఎస్‌పి వకుల్ జిందాల్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని చెప్పారు.

ఆమంచి కృష్ణమోహన్‌ను సత్కరిస్తున్న ఆలయ కమిటీ

ఆమంచికి సత్కారం

ప్రజాశక్తి - చిన్నగంజాం

మండలంలోని కొత్తపాలెం పంచాయతీలో శివరాత్రి తిరునాళ్ల సందర్భంగా బాల కోటేశ్వర స్వామిని చీరాల మాజీ ఎంఎల్ఎ ఆమంచి కృష్ణమోహన్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు ఆమంచి కృష్ణమోహన్‌ను శాలువాతో సత్కరించి స్వామివారి జ్ఞాపిక అందజేశారు.

కళ్ళజోళ్ళు పంపిణీ చేస్తున్న నరేంద్ర వర్మ

ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి - బాపట్ల

వేగేన ఫౌండేషన్, టిడిపి, జనసేన ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఉచిత కంటి మెగా వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. శిబిరంలో 182 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళను నరేంద్ర వర్మ అందజేశారు. జనవరిలో తమ ఫౌండేషన్, గుంటూరు శంకర కంటి ఆసుపత్రి, గుంటూరు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో 228మందికి కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించి ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేశామని అన్నారు. ఈశిబిరంలో సుమారు 323మందికి కంటి పరీక్షలు చేసినట్లు తెలిపారు. వారిలో 182మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు తెలిపారు. శస్త్ర చికిత్సలు చేయించి అవసరమైన వారికి కళ్ళజోళ్ళు ఉచితంగా అందజేస్తామని తెలిపారు.

కేజీ బేసిన్ సహజవాయువు కోసం ఉద్యమిద్దాం

సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కొల్లా రాజమోహన్

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

కృష్ణా గోదావరి బేసిన్లోని చమురు నిక్షేపాలపై రాష్ట్ర వాటాను సాధించుకోవడానికి ప్రతి ఒక్కరు ఉద్యమించాలని కేజీ బేసిన్ చమురు సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కొల్లా రాజమోహన్ కోరారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో సీపీఐ (ఎంఎల్) రెడ్ స్టార్ రాష్ట్ర నాయకులు షేక్ మహ్మద్ బాషా అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానికంగా లభ్యమయ్యే సహజ వనరులను ఉపయోగించుకునే హక్కు ఆయా రాష్ట్రాలకు ఉంటుందని అన్నారు. సహజ వనరులు ఏ రాష్ట్రంలో ఉంటే ఆ రాష్ట్రానికి ఉత్పత్తిలో 50శాతం కేటాయించాలని 12వ ఆర్థిక సంఘం ఆదేశాలు ఉన్నప్పటికీ నిబంధనలు తుంగలో తొక్కి రాష్ట్ర అవసరాలకు సహజ వనరులను కేటాయించకుండా 1500కిలోమీటర్ల దూరాన ఉన్న గుజరాత్, మహారాష్ట్రకు ఏపీలోని గ్యాస్‌ను అక్రమంగా తరలిస్తూ ఆంధ్ర ప్రజలకు కేంద్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ కేజీ బేసిన్ ద్వారా ఉత్పత్తి అయ్యే సహజ వాయువు రాష్ట్రానికి సరసమైన ధరకు అందిస్తే కాకినాడ నుండి విశాఖపట్నం వరకు కాలుష్య రహిత రసాయనిక పరిశ్రమల కారిడార్ నెలకొల్పవచ్చని అన్నారు. కెజి బేసిన్ ద్వారా ఉత్పత్తి అయ్యే గ్యాస్‌లో రాష్ట్ర అవసరాలకు సగం ఉపయోగించుకొని రూ.లక్ష కోట్ల విలువైన పారిశ్రామిక పెట్టుబడులు తీసుకురావడం ద్వారా లక్షలాది మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని అన్నారు. చౌకగా లభించే గ్యాస్ ఆధారిత విద్యుత్తును అందించటం ద్వారా సిమెంట్, సెరామిక్, రసాయనిక, అల్యూమినియం, స్టీల్ ప్లాంట్, ఫ్యాబ్రికేషన్ పరిశ్రమల్లో ఉత్పత్తి ఖర్చు తగ్గుతుందని అన్నారు. రాష్ట్రంలో లభించే సహజ వనరులను దోచుకునే రిలయన్స్ వంటి కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాసే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరచి కేజీ బేసిన్లో లభ్యమయ్యే సహజవాయువును రాష్ట్ర అవసరాలకు ఇవ్వాలని కోరారు. రిలయన్స్ వంటి కార్పొరేట్ సంస్థలతో కుమ్మక్కై నిర్ణయించిన సహజ వాయువు ధరను వెంటనే తగ్గించాలని కోరారు. పైప్ లైన్ల ద్వారా గృహ అవసరాలకు 14కేజీల గ్యాస్‌ను రూ.100కే నిరంతరాయంగా అందించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి రాయల్టీగా

సభలో మాట్లాడుతున్న డాక్టర్ కొల్లా రాజమోహన్

లభించే సహజ వాయువులో 50శాతం రాష్ట్ర వాటాగా అందించాలనే డిమాండ్‌తో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో గతంలో రాష్ట్ర ప్రజలు పోరాడిన తీరులోనే కేజీ బేసిన్ గ్యాస్ – చమురు నిక్షేపాల్లో రాష్ట్ర వాటాకై సుదీర్ఘ ప్రజా ఉద్యమాన్ని నడిపాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమావేశంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావుల బాపయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు, కాంగ్రెస్ నాయకులు పేరం ప్రభాకర్, సనావుల్లా, మేకా యిర్మీయా, సుజాత, ఉప్పలపాటి అచ్యుత రామరాజు, గడ్డం జాన్ పాల్గొన్నారు.

ఎన్ని పొత్తులు పెట్టుకున్నా మళ్లీ సీఎం జగనే

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజని

ప్రజాశక్తి - మేదరమెట్ల

నేడు జరుగనున్న సిద్ధం సభ ప్రాంగణాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజని పరిశీలించారు. ఈసందర్భంగా పత్రికా విలేకరులతో శనివారం మాట్లాడారు. సిద్ధం మహాసభకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకుని సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎన్ని పార్టీలు కలిసిపొత్తులు పెట్టుకున్నా రాబోయే ఎన్నికల్లో మంచి మెజారిటీతో తిరిగి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. సిద్ధం సభల స్పందన చూస్తూ ఉంటే 175సీట్లు వైసీపీనే గెలుచుకునే అవకాశం కనిపిస్తుందని అన్నారు. ఈ సభకు 15లక్షల మంది హాజరవుతున్నట్లు తెలిపారు. సభలో సిఎం జగన్ పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేస్తారని తెలిపారు. 6జిల్లాల నుండి ప్రజలు పాల్గొన్నట్లు తెలిపారు. సిఎం చేసిన పరిపాలన, సంక్షేమం, నవరత్నాల అమలు చూస్తుంటే ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమం చేసి వైసిపి ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని అన్నారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ ఇప్పటివరకు ముఖ్యమంత్రులుగా చేసిన వారిలో జగన్‌కు ప్రత్యేకమైన స్థానం ఉందని అన్నారు. ఆయన ఆలోచన విధానం ప్రకారం గత ప్రభుత్వానికి, ఇప్పుటి ప్రభుత్వానికి పోల్చి చూసుకుంటే 100శాతం తేడా ఉందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పేదలకు నేరుగా మేలు జరిగిందని అన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా సంక్షేమ ఫలాలను లబ్ధిదారులకు అందించిన ఘనత సిఎం జగన్‌దేనని అన్నారు. సచివాలయం, వాలంటరీ వ్యవస్థలతో ప్రభుత్వ యంత్రాంగాని ప్రజల వద్దకు చేర్చి పాలనా సంస్కరణలు అమలు చేసినట్లు చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం ఆగిపోకుండా ఉండాలంటే మరల సీఎంగా జగన్మోహన్‌రెడ్డిని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అందుకే ప్రతి కార్యకర్త, అభిమాని సిద్ధం సభను జయప్రదం చేయాలని కోరారు.

5వేల మంది పోలీసు యంత్రాంగం

సిద్ధం మహాసభ వల్ల మేదరమెట్ల, పిచ్చుకల గుడిపాడు పరిసర ప్రాంతాలన్నీ పోలీస్ యంత్రాంగం చేతుల్లోకి

సమావేశంలో మంత్రి విడదల రజని, ఎంపి మోపిదేవి

వెళ్లిపోయాయి. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ప్రశాంత వాతావరణంలో సిద్ధం సభ జరిగే విధంగా చర్యలు చేపడుతున్నారు. ప్రయాణికులు, వాహనాలు వచ్చిన ప్రజలు ఇబ్బంది పడకుండా ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ, చర్యలు తీసుకోవడానికి 5వేల మంది పోలీసులతో బద్రత ఏర్పాటు చేశారు. 4వేల మంది పోలీసు సిబ్బంది శనివారానికి చేరుకున్నారు. ఆదివారానికి 5వేల మంది పోలీస్ యంత్రాంగం హాజరవుతున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. వాహనాలు నిలుపుకోవడానికి, వాహనాల దారి మళ్లించడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి ఇన్చార్జ్ పాలెం హనిమిరెడ్డి, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా హక్కులపై విస్తృత ప్రచారం జరగాలి

- మార్పు మహిళలతోనే సాధ్యం - ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

ప్రజాశక్తి - బాపట్ల

మహిళా హక్కులపై విస్తృత ప్రచారం జరగాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ పక్షోత్సవంలో భాగంగా స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య ప్రజా సంఘాల కార్యాలయంలో ఉపాధ్యాయ, మహిళా, శ్రామిక మహిళల సంయుక్తంగా శనివారం నిర్వహించిన మహిళా దినోత్సవ సభలో ఆమె మాట్లాడారు. సభకు శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ రేఖ ఎలిజిబెత్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ మహిళల శ్రమ పెరుగుతోందని అన్నారు. మహిళలకు సమాన గౌరవం, సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. మహిళలకు కనీస వేతనం అందే రంగాల్లో 2019లో మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చాక 23శాతం ఉన్న ఉపాధి అవకాశాలు 15శాతానికి పడిపోయాయని అన్నారు. వ్యవసాయ రంగంలో స్త్రీ, పురుషుల మధ్య వేతన వ్యత్యాసంతో అసమానతలు పెరిగిపోతున్నాయని అన్నారు. రూ.4వందలున్న ఉన్న గ్యాస్ సిలిండర్ ధర రూ.11వందలకు పెంచిన పాపం మోడీదేనని అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా గ్యాస్ సిలిండర్‌పై రూ.వంద తగ్గించామని చెప్పి మొసలి కన్నీళ్లు కారుస్తున్న మోడీ ఎన్నికల వ్యూహంలో భాగమేనని అన్నారు. రూ.5వందలకు గ్యాస్ సిలిండర్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. నిత్యవసర సరుకులు చౌక

సమావేశంలో ఐద్వ రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి

ధరల దుకాణాల ద్వారా సరఫరా చేయాలని అన్నారు. ఉపాధి ఉంటేనే మహిళలకు గౌరవం లభిస్తుందని అన్నారు. మహిళలపై హింస పెరుగుతున్న నేపథ్యంలో మద్యాన్ని సమూలంగా నిర్మూలించాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ఈ విధానాలపై స్పష్టమైన హామీ ఇవ్వాలని అన్నారు. వ్యవస్థలో సమూల మార్పు మహిళలతోనే సాధ్యమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో నారి శక్తిని నిరూపించి మతతత్వ పార్టీలను తుదముట్టించాలని అన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్ పద్మావతి, సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి కుర్ర రామారావు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జడ వినయ్ కుమార్, యుటిఎఫ్ సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు టి కృష్ణ మోహన్, ఐద్వా జిల్లా నాయకురాలు సుభాషిణి, సామేలు, శరత్ పాల్గొన్నారు.

విద్యార్థి తండ్రికి నగదు అందజేస్తున్న డాక్టర్ కావ్య

పేద విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - చీరాల

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక రోటరీ సామాజిక భవనం నందు చెరుకుపల్లి శ్రుతి నర్సింగ్ కాలేజిలో ఎంఎస్సి నర్సింగ్ రెండవ సంవత్సరం చదువుచున్న జాండ్రపేటకు చెందిన బండారు జగదీష్ అనే విద్యార్థికి కాలేజ్ ఫీజు నిమిత్తం శనివారం ఆర్థిక సహాయం అందజేశారు. రోటరీ క్లబ్ సభ్యుడు బండారుపల్లి హేమంత్ కుమార్ రూ.20వేలు ఆర్థిక సహాయం డాక్టర్ కావ్య చేతుల మీదుగా అందజేశారు. బాగా చదువుకొని పేద ప్రజలకు, మానసిక దివ్యాంగులకు సేవ చేయాలని కోరారు. పేదల అభివృద్ధి కోసం రోటరీ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. రోటరీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మామిడాల శ్రీనివాసరావు, చీరాల కృష్ణమూర్తి, పోలుదాసు రామకృష్ణ, బి హేమంత్ కుమార్, డాక్టర్ కావ్య, డివి సురేష్, జివై ప్రసాద్, పూర్ణచంద్రరావు, శంకరరెడ్డి, ప్రతాప్, బాల వెంకటేశ్వరరావు, జాలాది కృష్ణ, రోటరీ సభ్యులు, విద్యార్థి తండ్రి పాల్గొన్నారు.

ప్రజాశక్తి
5
ఆదివారం 10 మార్చి 2024

ఈఎంఆర్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ విద్యాలయాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ బి రవీంద్రారెడ్డి తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతుల్లో ప్రవేశానికి అర్హులైన గిరిజన బాల బాలికల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. అలాగే వీటితో పాటు 7, 8వ తరగతులలో మిగిలిఉన్న సీట్లను భర్తీ చేస్తున్నట్టు తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తులు సమర్పించడానికి మార్చి 31వ తేదీ వరకు గడువు ఉందన్నారు. ఈ అవకాశాన్ని గిరిజన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు ప్రిన్సిపాల్ శామ్యుల్ జోబ్‌ను 7330769942, 9441622761 సెల్ నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

నిఖార్సయిన జర్నలిస్టు 'ఓరుగంటి': జంకె

ప్రజాశక్తి-మార్కాపురం

తొలితరం పాత్రికేయుల్లో ఓరుగంటి వెంకటరమణయ్య ఒకరని, ఆయన పాత్రికేయ వృత్తిలో అంకితభావంతో పనిచేయడంతో ప్రత్యేక గుర్తింపు పొందారని ఎపిఐఐసి చైర్మన్ జంకె వెంకటరెడ్డి అన్నారు. ఓరుగంటి వెంకటరమణయ్య వర్ధంతి కార్యక్రమం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఓరుగంటి విగ్రహానికి జంకె వెంకటరెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభకు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు డి మోహన్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సభలో ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె నాసరయ్య, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత టివిఎన్ జగన్నాథ్, ఐజెయు సభ్యులు ఎన్‌వి రమణ, ఓరుగంటి వెంకటరమణయ్య తనయుడు, సీనియర్ పాత్రికేయులు ఓరుగంటి మల్లిక్ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా జంకె మాట్లాడుతూ రమణయ్య స్వాతంత్ర్యోద్యమంలోనూ పాల్గొన్నారని అన్నారు. అప్పటి ముఖ్యమంత్రులు కూడా మార్కాపురం ప్రాంతంలో పర్యటనలకు విచ్చేసిన సందర్భంగా ఓరుగంటిని పేరుపెట్టి పిలిచేవారన్నారు. సమాజ అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసినట్లు చెప్పారు. నేటి తరం పాత్రికేయులు ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలని, వృత్తిపరంగా గుర్తింపు తెచ్చుకోవాలని, సమాజానికి ఉపయోగపడాలని సూచించారు. కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఓరుగంటికి నివాళి అర్పిస్తున్న ఎపిఐఐసి చైర్మన్ జంకె తదితరులు

అల్లూరి పోలేరమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా 'దాసరి'

ప్రజాశక్తి-మార్కాపురం

దాసరి వెంకటేశ్వర్లు

మార్కాపురం పట్టణ సమీపంలోని తర్లుపాడు రోడ్‌లోని అల్లూరి పోలేరమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా దాసరి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఆయనతో పాటు పలువురు ధర్మకర్తల నియామకం జరిగింది. వీరు త్వరలోనే ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

టిడిపిలో చేరినవారితో డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

144 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

గత తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేసిన ఎస్సీ సంక్షేమ పథకాలన్నింటినీ టిడిపి-జనసేన కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పునరుద్ధరిస్తామని మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. జగన్ ప్రభుత్వంలో ఎస్సీలపై జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు బలైపోవడం చూసి మండలంలోని హనుమంతునిపాడు నుంచి 45 కుటుంబాలు, కొండారెడ్డిపల్లి నుంచి 26 కుటుంబాలు, రసీదుపురం నుంచి ఎనిమిది కుటుంబాలు, కోటి తిప్పల నుంచి మూడు కుటుంబాలు, నీలకంఠాపురం నుంచి 22 కుటుంబాలు, ఉప్పలపాడు నుంచి 31 కుటుంబాలు, రామయపల్లి నుంచి 15 కుటుంబాలు, వేములపాడు నుంచి 25 కుటుంబాలు మొత్తం 144 కుటుంబాలు వైసీపీ నుంచి ఉగ్ర నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆర్థికంగా చేయూతనివ్వకుండా ఎస్సీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తోందని అన్నారు.

వైసీపీ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-పుల్లలచెరువు

పుల్లలచెరువు మండలం కేంద్రంలో వైసీపీ మండల కార్యాలయాన్ని యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ శనివారం ప్రారంభించారు. అనంతరం బూత్ కమిటీలకు సంబంధించిన సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లడుతూ చంద్రబాబుకు గెలుస్తామన్న ధైర్యం లేకే ఇతర పార్టీలను కలుపుకొని పోటీ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేయనన్ని అభివృద్ధి పనులు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేస్తున్నారని ప్రజలకు వివరించాలన్నారు. ఆదివారం జరగనున్న సిద్ధం సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపిపి కందుల వెంకటయ్య, జడ్పిటిసి వాగ్యా నాయక్, వైసీపీ మండల కన్వీనర్ బివి సుబ్బారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దదోర్నాలలో అన్నదానం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల: పెద్దదోర్నాలలోని ఇస్కాం టెంపుల్ ఆధ్వర్యంలో శనివారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీశైలం వెళ్లి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఇస్కాం టెంపుల్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నవరాత్రులు అయిపోయేంత వరకు నిర్వహిస్తామని చెప్పారు.

రాష్ట్ర స్థాయి మహిళల హాకీ పోటీలు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి మహిళల సీనియర్ హాకీ పోటీలు రెండో రోజైన శనివారం ఉత్సాహంగా సాగాయి. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా మద్దిపాడు ఏఎంసీ మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు చెరుకూరి రఘుకిరణ్, ఎంఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత మన్నం నాగరాజు, హాకీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్, జిల్లా సెక్రెటరీ ఏ సుందరరామిరెడ్డి, సెలక్షన్ కమిటీ మెంబర్ జ్ఞానేశ్వర్‌రెడ్డి, టోర్నమెంట్ కోఆర్డినేటర్ టి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెండు సెమీ ఫైనల్స్

శనివారం నాడు రెండు సెమీఫైనల్స్ మ్యాచ్‌లు జరిగాయి. మొదట సెమీఫైనల్ ఉమ్మడి అనంతపురం జిల్లా కాకినాడ జట్ల మధ్య జరుగగా రెండు గోల్స్ తేడాతో కాకినాడ జట్టు విజయం సాధించింది. రెండో సెమీఫైనల్ అనకాపల్లి విశాఖపట్నం జట్ల మధ్య జరుగగా ఒక గోల్ తేడాతో అనకాపల్లి జట్టు విజయం సాధించింది. ఆదివారం ఫైనల్ మ్యాచ్ కాకినాడ అనకాపల్లి జట్ల మధ్య జరుగుతుందని టోర్నమెంట్ కోఆర్డినేటర్ టి రవికుమార్ తెలిపారు.

11న వై.పాలెంలో చంద్రబాబు సభ రద్దు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రజాగళం బహిరంగ సభ ఈ నెల 11వ తేదిన జరగాల్సి ఉండగా కొన్ని కారణాల వల్ల రద్దయినట్లు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు తెలిపారు. మూడో తేదీన జరగాల్సిన లోకేష్ యువగళం సభ కూడా రద్దయిన విషయం తెలిసిందే.

లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి-కొనకనమిట్ల

గనివెనపాడులో లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ పాలూరి లక్ష్మీ వెంకటేశ్వర్లు

మండలంలోని గనివెనపాడు గ్రామంలో జగనన్న సంపూర్ణ ఇళ్ల పట్టాలను 9 మంది లబ్ధిదారులకు సర్పంచ్ పాలూరి లక్ష్మీ వెంకటేశ్వర్లు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా పి.లక్ష్మీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామంలో ఇళ్ల స్థలాలు లేక కొంతమంది సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. మొదటి విడతగా 9 మంది లబ్ధిదారులను గుర్తించి వారికి ఇళ్ల పట్టాలను అందజేసినట్లు తెలిపారు. ఇళ్లపట్టాలు రానివారు ఎవరు బాధపడవద్దని, అర్హత కలిగి వారందరికీ పట్టాలు ఇచ్చేలా అధికారులతో మాట్లాడి రెండో విడతలో వచ్చేలాగా కృషి చేస్తామని సర్పంచి లక్ష్మీ వెంకటేశ్వర్లు తెలిపారు. గ్రామాభివద్ధికి మీరందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలూరి వెంకటసుబ్బయ్య, పాలూరి కాశయ్య, ఆకుమల్ల చిన్నకాసిం, లబ్ధిదారులు పాల్గొన్నారు.

భైరవకోన హుండీ ఆదాయం రూ.3,20,641

ప్రజాశక్తి-సిఎస్ పురం

శ్రీభైరవేశ్వరస్వామి ఆవరణలో డిఎఫ్ఓ డిఎఫ్ సుబ్బారావు సమక్షంలో భైరవకోన హుండీ లెక్కింపు కార్యక్రమం శనివారం జరిగింది. మహాశివరాత్రి సందర్భంగా వచ్చిన హుండీ ఆదాయం రూ.3,20,641 వచ్చినట్లు ఇఓ నర్రా నారాయణరెడ్డి, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సిద్దు రమణారెడ్డి తెలిపారు. టిక్కెట్ల ద్వారా రూ.1,17,585, హుండీ ద్వారా రూ.2,03,056 వచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ అధికారులు, సిద్దు వెంకటరెడ్డి, ట్రస్ట్ బోర్డ్ మెంబర్ గంథం వెంకటాద్రి, బసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన ఏసీ మెకానిక్‌లు

టిడిపిలోకి ఆహ్వానం

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి టిడిపిలోకి వలసలు కొనసాగుతున్నాయి. శనివారం కనిగిరికి చెందిన ఏసీ మెకానిక్‌లు, మోటర్ ఫీల్డ్ మెకానిక్‌లు 30 కుటుంబాలకు పైగా టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

పిసిపల్లి మండలం నుంచి 30 కుటుంబాలు..

పీసీ పల్లి మండలం నుంచి 30 కుటుంబాలు టిడిపిలో చేరాయి. మండలంలోని పెదర్లపాడుకు చెందిన 26 కుటుంబాలు, తలకొండపాడు, అడవిలోపల్లి నుంచి రెండు కుటుంబాలు చొప్పున వైసీపీని వీడి టిడిపిలో చేరాయి. వారికి డాక్టర్ ఉగ్ర పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

సిఎస్ పురం మండలం నుంచి ఆరు కుటుంబాలు..

సిఎస్ పురం మండలం పెదరాజుపాలెంకు చెందిన ఆరు కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరాయి. వారికి డాక్టర్ ఉగ్ర పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరాచక వైసీపీ ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు విసుగు చెందారని, చంద్రబాబు పాలన కావాలని కోరుకుంటున్నారని అన్నారు. తనను ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన టిడిపి నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

'కలలకు రెక్కలు' విద్యార్థినులకు వరం: గూడూరి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మాట్లాడుతున్న ఎరిక్షన్‌బాబు

కలల రెక్కలు పథకం విద్యార్థినులకు వరం లాంటిదని టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. శనివారం యర్రగొండపాలెంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ మహిళా సాధికారత దిశగా తెలుగుదేశం పార్టీ టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మరో కీలక ముందడుగు వేశారన్నారు. 'కలలకు రెక్కలు' అనే పేరుతో ఓ సరికొత్త పథకాన్ని మహిళల కోసం తీసుకొచ్చారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏ ఆడబిడ్డ కూడా చదువుకు సంబంధించి డబ్బుల కొరతతో ఇంటికి పరిమితం కాకూడదనే ఆలోచనతో నూతన పథకాన్ని తీసుకుని వచ్చినట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ విజయవంతంగా పూర్తి చేసిన మహిళలు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని తెలిపారు. ఈ పథకం కింద నమోదు చేసుకున్న మహిళలు తీసుకునే బ్యాంక్‌లోన్‌కు తెలుగుదేశం-జనసేన ఉమ్మడి ప్రభుత్వం బాధ్యత (హామీ) వహిస్తుంది. వడ్డీని కూడా ప్రభుత్వం చెల్లిస్తుంది. తెలుగుదేశం-జనసేన అధికారంలోకి రాగానే ఈ పథకాన్ని అమలు చేస్తామన్నారు. టిడిపి మహిళా అధ్యక్షురాలు రవణమ్మ, టిడిపి మండల కన్వీనర్లు చేకూరి సుబ్బారావు, ఏరువ మల్లికార్జునరెడ్డి, నాయకులు చిట్టేల వెంగళరెడ్డి, వేగినాటి శ్రీనివాస్, మంత్రూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధం సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-త్రిపురాంతకం

బాపట్ల జిల్లాలోని మేదరమెట్ల హైవే వద్ద జరిగే సిద్ధం సభను జయప్రదం చేయాలని యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ కోరారు. శనివారం త్రిపురాంతకం మండల వైసీపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ సిద్ధం సభకు మండలంలోని ప్రతి గ్రామం నుంచి ఎక్కువ మంది కార్యకర్తలు తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కోట్ల సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ చెల్లా యల్లారెడ్డి, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఆర్‌పి జనరల్ సెక్రటరీగా సర్దార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎన్‌హెచ్‌ఆర్‌పి ఫోరం ఫర్ హ్యూమన్ రైట్స్ జిల్లా జనరల్ సెక్రటరీగా ఎస్ సర్దార్ ఎంపికయ్యారు. ఈ మేరకు చైర్మన్ రామచంద్రనాయుడు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా సర్దార్‌కు వర్కింగ్ ఇన్‌ఛార్జి మక్కెన థామస్ శుభాకాంక్షలు తెలిపారు.

సర్దార్

తొలి ఓటు రాష్ట్ర ప్రగతిని చాటాలి

మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎన్ కార్యక్రమంలో ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్

ప్రజాశక్తి - రేపల్లె

రాష్ట్రాభివృద్ధికి పాటుపడే నేతను గుర్తించి, ఆలోచించి తొలిసారి ఓటు హక్కు పొందిన యువత సార్వత్రిక ఎన్నికల్లో ఓట్లు వేయాలని ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్ కోరారు. పట్టణంలోని శ్రీ గుత్తికొండ లక్ష్మీనారాయణ కళ్యాణ మండపంలో నూతన ఓటర్ల పరిచయ కార్యక్రమం శనివారం నిర్వహించారు. నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి, రేపల్లె టౌన్, రూరల్ నుండి నూతన ఓటర్లు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. తొలుత టిడిపి వ్యవస్థాపకులు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. యువత తొలిసారిగా వేసే ఓటు దేశ, రాష్ట్ర గతిని మార్చేదిగా ఉండాలని అన్నారు. దేశ, రాష్ట్ర గతిని మార్చగల నేత చంద్రబాబు మాత్రమేనని అన్నారు. ఎన్నో ఐటీ కంపెనీలు ప్రారంభించి యువతకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చంద్రబాబు కృషి చేస్తే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కంపెనీలను తరిమివేశారని అన్నారు. సైకో పాలనలో రాష్ట్రం 30ఏళ్లు అభివృద్ధిలో వెనక్కి వెళ్ళిందని అన్నారు. భావితరాల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని చెప్పారు. రాష్ట్రానికి రాజధాని లేదని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని అన్నారు. అభివృద్ధి అంతకంటే లేదన్నారు. ప్రశ్నించే తత్వాన్ని ఉక్కు పాదంతో అణిచివేస్తూ అరాచక పాలన సాగిస్తున్నారని అన్నారు. యువత మేల్కొనాలని, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, అభివృద్ధి, రాబోవు తరాలకు మంచి జరగాలనే ఉద్దేశంతో టిడిపి కృషి చేస్తుందని తెలిపారు. టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రయోజనాల కోసం కూటమిగా ఏర్పడి సైకో పాలనపై యుద్ధం చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రాన్ని రూ.లక్షల కోట్ల అప్పులు ఊబిలోకి నెట్టారని అన్నారు. రానున్న తరాలపై కూడా అప్పులు పెనుభారంగా మారనున్నాయని వివరించారు. అమరావతి రాజధాని నిర్మాణం కోసం రూ.28వేల ఎకరాల భూమి సేకరించి అభివృద్ధి చేయాలని టిడిపి అధినేత చంద్రబాబు చూస్తే ప్రస్తుత సిఎం జగన్ అమరావతిని నాశనం చేసి రాజధాని లేని రాష్ట్రంగా తయారు చేశారని ఆరోపించారు. తాను జైలుకు వెళ్లాడు కాబట్టి అందరిని జైలుకు పంపించాలని అక్రమ కేసులు పెడుతూ చంద్రబాబును వేధింపులకు గురి చేశారని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం మనసుకు నచ్చిన వారికి ఓటేయాలని నూతన ఓటర్లకు సూచించారు. యువతకు, మహిళలకు అద్భుతమైన పథకాల ద్వారా చేయూతను అందించేందుకు టిడిపి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని టిడిపి నినాదమని అన్నారు. అందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. పరిపాలన వికేంద్రీకరణ, మూడు రాజధానుల పేరుతో ప్రజలను మోసం చేస్తూన్న జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని రాజధాని లేని రాష్ట్రంగా చేశారని ఆరోపించారు. అనంతరం నూతన ఓటర్లతో ముఖాముఖి నిర్వహించారు. టిడిపి, జనసైనికులు రాష్ట్రంలో కొనసాగుతున్న దుర్మార్గపు పాలనను అంతం చేసేందుకు సైనికులు వలె పని చేసి టిడిపి విజయానికి కృషి చేయాలని అన్నారు. ఎపిడబ్ల్యూ కార్యదర్శి కొండయ్య చౌదరి, శివరామకృష్ణ, కళ్యాణ్, హైమ, నాగబాబు, సురేష్, నరేంద్ర పాల్గొన్నారు.

సభలో ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్

ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ దేవరకొండ రాము

అమృతలూరులో ఇళ్ల పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి - అమృతలూరు (చెరుకుపల్లి)

చేసిన వాగ్దానాలను అమలు చేయడంలో సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలిచారని అమృతలూరు సర్పంచ్ దేవరకొండ రాము అన్నారు. అమర్తలూరులో ఐదు జగనన్న కాలనీలకు చెందిన 245 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ చేశారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన వాగ్దానాల అన్నిటిని అమలు చేసి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. మరల అధికారంలోకి వచ్చిన వెంటనే మరిన్ని సంక్షేమ పదకాలు అమలు చేస్తారని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎన్ కుమార్, విఆర్ఒ నవీన్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ తిరుమలరావు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న కోట వెంకటేశ్వరరెడ్డి

ఎన్నికలపై చైతన్యం అవసరం

ప్రజాశక్తి - చీరాల

ఊరూరా జనవిజ్ఞానం, ప్రజాస్వామ్య చైతన్యం, ఎన్నికల విజ్ఞానంపై విస్తృతంగా చర్చించాలని ఘంటసాల చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వరరెడ్డి అన్నారు. సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ కార్యాలయంలో కరపత్రాలు అవిష్కరించారు. రాజ్యాంగ మౌలిక లక్ష్యాలైన ప్రజాస్వామ్య, లౌకిక విధానం, సమసమాజం స్థాపనకై అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్యానికి నేడు ధనం, కులం, మతం, మద్యం, నేరస్థ రాజకీయాలు ప్రమాదకరంగా మారాయని అన్నారు. ఇవే ఓటర్లను ప్రభావితం చేస్తున్నాయని అన్నారు. ప్రజలందరూ ఓటు హక్కును వినియోగించుకుని మంచి ప్రభుత్వాలను ఎన్నుకోవాలని కోరారు. ఈ ప్రమాదాల నుండి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. డాక్టర్ ఎ నాగ వీరభద్రా చారి అధ్యక్షత వహించారు. సమావేశంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ నాయకులు సింహాద్రి యల్లమందరెడ్డి, అభ్యుదయ భావాల వేదిక నాయకులు ఎ రామారావు, మునీరుల్లా ఖాన్, ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక నాయకులు ఆట్ల బాలాజీరెడ్డి, హేతువాద సంఘం నాయకులు ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

టిడిపి ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి ఆనందబాబు

యలవర్రులో ప్రచారం

ప్రజాశక్తి - వేమూరు

అమృతలూరు మండలం యలవర్రు గ్రామంలో టిడిపి, జనసేన ఎన్నికల ప్రచారం మాజీ మంత్రి నక్క ఆనంద్ బాబు శనివారం నిర్వహించారు. రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన కొనసాగుతుందని అన్నారు. అరాచక పాలన అంతం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. టిడిపి, జనసేన ఆధ్వర్యంలో రాష్ట్రంలో అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గడిచిన ఐదేళ్లలో వైసిపి అరాచకాలను, అక్రమాలను ప్రజలకు వివరించాలని, టిడిపి అధికారానికి వస్తే అమలు చేసే పథకాలు వివరించాలని కోరారు. అమృతలూరు మండలం యలపర్రు గ్రామ టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమమే లక్ష్యం: బాలాజీ

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళులా సుపరి పాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని వైసిపి పర్చూరు ఇంచార్జ్ యడం బాలాజీ కోరారు. మండలంలోని నాగరాజు పల్లి తండాలో వైసిపి సీనియర్ నాయకులు దాసం హనుమంతరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. తాండాలో గత కొన్నేళ్లుగా పొలం సాగుచేసుకుంటున్న 84మంది పేద రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు అందజేశారు. అనంతరం రూ.33లక్షల మండల పరిషత్ నిధులతో తాండాలో నిర్మించిన ఆర్వో వాటర్ ప్లాంట్, సైడ్ కాలువలను ప్రారంభించారు. అర్హతే ప్రామాణికంగా అనేక సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందించిన ఘనత సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. మద్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో పథకాల ఫలితాలను జమ చేసినట్లు తెలిపారు. ఇచ్చిన హామీలు అమలు చేసి అభివృద్ధిని కళ్లెదుట ఆవిష్కరించి ఓట్లు అడగడం చరిత్ర సృష్టించడమేనని అన్నారు. చిరిత్రలో ఎన్నడూ లేని విధంగా పాలనా సంస్కరణలు తెచ్చినట్లు చెప్పారు. సీఎం జగన్‌తోనే సంక్షేమ పథకాల అమలు సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి భూక్యా శాంతి భాయి, బాబు నాయక్, నాగరాజుపల్లి సర్పంచ్ దాసరి నరేంద్ర బాబు, దాసం అశోక్ బాబు, సొసైటీ అధ్యక్షులు దివ్వే కిషోర్ బాబు, వైసిపి నాయకులు రమావత్ శ్రీను నాయక్, భూక్యా గోవిందు నాయక్, జస్సావత్ పరీశా నాయక్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసిపి ఇన్‌ఛార్జి యడం బాలాజీ

వైసీపీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న అశోక్ బాబు

వైసీపీలో చేరిక

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని అద్దేపల్లి గ్రామంలో ఆరు ఎస్టి, 20ముస్లిం కుటుంబాలు టిడిపి నుండి వైసీపీలో శనివారం చేరారు. వీరికి వైసీపీ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు వైసిపి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్న పథకాలకు ఆకర్షితులై టిడిపి నుండి వైసీపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన, అభివృద్ధి కొనసాగటానికి మరో సారి జగన్మోహన్‌రెడ్డిని సిఎంను చేసుకోవాల్సిన అవసరం రాష్ట్ర ప్రజలపై ఉందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బీబీ లలిత కుమారి, జెడ్పిటిసి ఉదయ భాస్కరి, సర్పంచ్ ద్వారా రవికిరణ్మయి, వైసిపి నాయకులు సిరాజుద్దీన్, బండారు శ్రీనివాసరావు, రెహమాన్, చెన్నయ్య, బాలాజీ, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తు కోసమే పొత్తులు

కొండపి ఎంఎల్ఎ డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి

ప్రజాశక్తి - కొండపి

రాష్ట్ర భవిష్యత్తు, అబివృద్ధి కోసమే పొత్తు పెట్టుకోవడం జరిగిందని ఎంఎల్ఎ డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో నాయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రవేశ పెట్టిన మ్యానుపెస్టో ద్వారా ప్రతి ఇంటికి ఎంత లబ్దిచేకూరుంతో వివరించాలని నాయకులకు సూచించడం జరిగిందన్నారు. రాబోయే 40రోజులు ప్రతి నాయకుడు కష్టపడి పనిచేయాలని అన్నారు. పేద, మద్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్న నిరంకుశ వైసిపి ప్రభుత్వాన్ని తరిమి కొట్టే విదంగా పనిచేయాలని తెలిపారు. టిడిపిని రాష్ట్రంలో గెలిపించుకోవాల్సిన బాద్యత మనపై ఉందని అన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో చేసి అభివృద్దిని ఓటరుకు గుర్తు చేయ్యాల్సిన బాద్యత నాయకులపై ఉందన్నారు. ప్రతి గ్రామంలో చదువుకున్న యువత చంద్రబాబుకు ఓటు వేయాలని ఉన్నారని అన్నారు. గ్రామాల్లో యువత ఎంత మంది ఉన్నారో గుర్తించి బయట ఉన్నవారికి పోన్‌ద్వారా పిలిపించుకోవాల్సిన బాద్యత ఉందన్నారు. వైసిపి పాలనలో బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో సమగ్రాభివృద్ధి, సంక్షేమాన్ని అందించే సత్తా చంద్రబాబుకే ఉందన్నారు. అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చేప్పాలన్నారు. వైసిపి ప్రభుత్వం వాలీంటర్లను ప్రచార సాధనంగా ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. అలా ఉపయోగించుకున్న చోట మనవాళ్లు పొటోలు తీసి ఎన్నికల కమీషన్‌కు పంపించవచ్చుని అన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు వాలంటీర్లను ప్రచార సాధనంగా ఉపయోగించకూడదని తెలిపారు. అధికార దుర్వినియోగానికి పాల్పడితే ఎన్నికల కమిషన్‌కు పిర్యాదు చేయాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో మాజి ఎఎంసి చైర్మణ్ జి రామయ్యాచౌదరి, టిడిపి మండల అద్యక్షులు బి యలమందనాయుడు, బత్తుల నారాయణస్వామి, నరసారెడ్డి, తిప్పారెడ్డి, కృష్ణారెడ్డి, వసంతరావు, రావిపాటి సీతమ్మ, ఎన్ సుబ్బరామయ్య, బి సోమయ్య పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే స్వామి

ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఈవీఎంలపై ఓటర్లకు అవగాహన

ప్రజాశక్తి - యర్రగొండపాలెం

మండలంలోని వీరభద్రాపురం, వెంకటాద్రిపాలెం, గంజివారిపల్లి, జంగంవారిపల్లి, శాంతినగర్ గ్రామాల్లో ఎన్నికల సెక్టార్-2 అధికారులైన ఎంఈఒ ఆంజనేయులు, తహశీల్దారు సోమ్లా నాయక్‌లే కలిసి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా ఓటర్లకు ఓటింగ్ విధానంపై శనివారం అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఓటు విలువ తెలుసుకొని, ఓటు వేసే విధానంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓటు ద్వారా ఎన్నుకునే ప్రభుత్వాలు మీ పిల్లల భవిష్యత్తును నిర్ణయిస్తాయని తెలిపారు. మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ ఖాదీర్ మొహిద్దీన్, విఆర్వో నాసర్‌వలి, ఎఎస్ఐ బ్రహ్మయ్య, విఆర్ఏ గాబ్రియేల్ తదితరులు పాల్గొన్నారు.

బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డికి ఘన స్వాగతం

వైసిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - దర్శి

రానున్న ఎన్నికల్లో వైసిపిని గెలిపిస్తేనే పథకాలు కొనసాగుతాయని జెడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైసిపి ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్‌ఎ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 9వ వార్డులో శనివారం ఇంటింటి ప్రచారం చేశారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి పథకాలన్నీ నేరుగా లబ్ధిదారులకు అందేవిధంగా చర్యలు చేపట్టారన్నారు. ఆ వార్డులో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అర్హులందరికీ పెన్షన్లు, రేషన్ కార్డులు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. వార్డులో ప్రజలు పుష్పగుచ్ఛం ఇచ్చి పూలదండలతో ఘన స్వాగతం పలికారు. మాజీ ఎఎంసీ చైర్మన్ కెవి రెడ్డి అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు వల్ల విజయభాస్కర్, మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు మేడంగా మోహన్‌రెడ్డి, ఆవుల జ్యోతి, వైసిపి మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు హరీష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

సిద్ధం సభకు తరలి రావాలి

ప్రజాశక్తి - దర్శి

సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన సిద్ధం సభను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే, వైసిపి ఇన్చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కోరారు. తాళ్లూరు నాయకులతో తూర్పుగంగవరంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 10న మేదరమెట్ల వద్ద జరిగే సిద్ధం సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. శివ రామపురంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు తూము వెంకట సుబ్బారెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీలు ఎడమగంటి వెంకటేశ్వరరెడ్డి, మంచాల నాగార్జునరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు మారం ఇంద్రసేనారెడ్డి, పోశం మధుసూదన్‌రెడ్డి, కోట రామిరెడ్డి, గోళ్లపాటి మోషే, నాయకులు ఐవి రెడ్డి, రమణారెడ్డి, సర్పంచులు వలి, చార్లెస్ సర్జన్, శ్రీకాంత్‌రెడ్డి, ఉప సర్పంచి పులి ప్రసాద్‌రెడ్డి, యాడిక శ్రీనివాసరెడ్డి, పిఎసిఎస్ చైర్ పర్సన్‌లు కుమ్మిత జయరామిరెడ్డి, ఎలమందారెడ్డి పాల్గొన్నారు.

నారాయణరెడ్డికి నివాళి అర్పిస్తున్న డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

నారాయణరెడ్డికి ఘన నివాళి

ప్రజాశక్తి - వెలిగండ్ల

మండలంలోని సూరవారిపల్లికి చెందిన దప్పిలి నారాయణరెడ్డి (50) కనిగిరి – కొత్తూరు వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. మెరుగైన వైద్యం కోసం ఒంగోలు ప్రైవేట్ వైద్యశాల్లో చేర్పించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందడంతో అతని స్వగ్రామైన సూరవారి పల్లికి తీసుకొని వచ్చారు. విషయం తెలుసుకున్న కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి గ్రామానికి వెళ్లి నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట టిడిపి మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, వెలిగండ్ల ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వరరెడ్డి, మొటాటి వెంకట సుబ్బారెడ్డి, కొండు విజయభాస్కర్‌రెడ్డి ఉన్నారు.

సచివాలయంతో ప్రజల వద్దకే పాలన

మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి - శింగరాయకొండ

సచివాలయాల ద్వారానే ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించుతున్నామని రాష్ట్ర పురపాలక పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. మండలంలోని మూలగుంటపాడు గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్‌ను ఆయన శనివారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు సామంతుల రవికుమార్ రెడ్డి, సర్పంచ్ డాక్టర్ బత్తుల శివరామిరెడ్డి, వ్యవసాయ శాఖ ఏడి నిర్మల కుమారి, పిఆర్ డిఈ రవిబాబు, ఎఈ కోట శ్రీహరి, కార్యదర్శి రామారావు పాల్గొన్నారు.

సచివాలయ ప్రారంభంలో మంత్రి ఆదిమూలపు సురేష్

రెండేళ్లుగా త్రాగు నీరు లేవు

మూలగుంటపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని డాక్టర్ గారి తోటలో రెండు సంవత్సరాల నుంచి త్రాగడానికి నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మంత్రి ఆదిమూలపు సురేష్ దష్టికి మహిళలు తీసుకువెళ్లారు. వెంటనే అధికారులతో మాట్లాడి త్రాగునీరు వచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.

మన్నం ట్రస్టు సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - చీమకుర్తి

గ్రైండర్లు ఇస్తున్న డాక్టర్ బి జవహర్, మన్నం శ్రీధర్

మన్నం సుబ్బారావు పేరున గత 20ఏళ్ళుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మన్నం సుబ్బారావు మెమోరియల్ ట్రస్టు సేవలు అభినందనీయమని జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ బి జవహర్ పేర్కొన్నారు. స్థానిక ఎస్‌కెఆర్ బధిరుల పాఠశాల్లో మన్నం సుబ్బారావు వర్ధంతి సంధర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. సభకు చీమకుర్తి లయన్స్‌క్లబ్ డైరక్టర్ చలువాది రమేష్ అధ్యక్షత వహించారు. డాక్టర్ జవహర్ మాట్లాడుతూ కన్న తల్లిదండ్రులను మరిచిపోతున్న ఈరోజుల్లో తండ్రిని గుర్తుపెట్టుకొని ఆనవాయితీగా ప్రతి ఏడాది రూ.లక్షలు ఖర్చు పెడుతున్న మన్నం శ్రీధర్, ఆయన సోదరులు అభినందనీయులని అన్నారు. ఎస్‌కెఆర్ పాఠశాల కరస్పాండెంట్ ఎస్ అంజిరెడ్డి మాట్లాడుతూ గత ఇరవై ఏళ్ళుగా మన్నం సుబ్బారావు ట్రస్టు బధిర విద్యార్థుల కోసం దాదాపు రు.5లక్షల సహకారం అందించారని అన్నారు. ప్రతి నెలనెలా రు.1000 ఆర్థికసహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. మన్నం శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది తన తండ్రి పేరున సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ సంధర్భంగా పేద మహిళకు తోపుడు బండి అందజేశారు. పాఠశాలకు కంప్యూటర్ అందజేశారు. ఇరువురు పేద మహిళలకు గ్రైండర్లు అందజేశారు. విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మన్నం రామకృష్ణ, మన్నం హరికృష్ణ, పిఈటి కరిచేటి హనుమంతరావు, పాఠశాల కరస్పాండెంట్ అంజిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్నికల నేపథ్యంలో వైపాలెంలో పోలీసు కవాతు

ప్రజాశక్తి - యర్రగొండపాలెం

కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

పట్టణంలో బిఎస్‌ఎఫ్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సంధర్భంగా సిఐ రాములు నాయక్ మాట్లాడు తూ రాను న్న సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు, ప్రజల్లో ధైర్యాన్ని నింపేందుకు కేంద్ర పోలీసు బలగాల ద్వారా కవాతు నిర్వ హించినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు ఎలాంటి పరిస్థి తుల్లోనైనా సిద్ధంగా ఉన్నామన్న సంకేతాన్ని ప్రజల్లోకి పంపేం దుకు కవాతు చేసినట్లు తెలిపారు.

బిజెపి, వైసిపి ప్రజాగ్రహానికి గురికాక తప్పదు

ప్రజాశక్తి - కొండపి

కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ రాబోతుందని, బిజిపి, వైసిపి ప్రజాగ్రహానికి గురికాక తప్పదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం అన్నారు. స్థానిక కామేపల్లి రోడ్డులోని శ్రీప్రసన్నాంజనేయ స్వామి దేవ స్థానంలో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో నాయన మాట్లాడారు. పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ అభయహస్తం మండలంలో లాంచనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎం ప్రసన్నరాజు, జి శ్రీనివాసరావు, దార్ల ఆంజనేయులు, మర్రిపూడికి ఎం మాలకొండయ్య, జరుగుమల్లికి కాకి రాజారావు, పొన్నలూరుకి కృష్ణరావు, సింగరాయకొండకి ఎస్‌కె రసూల్, జిల్లా సీనియర్ నాయకులు దండేల కృష్ణ, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం

కార్పొరేట్ స్కూల్‌కు ఎందుకు.?

ప్రజాశక్తి -శింగరాయకొండ

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె మన్మధరావు

విద్యా వ్యవస్థ బాగలేదని చెబుతూనే ఉన్నాం. కానీ గ్రామంలోని స్కూలు వదిలి కార్పొరేట్ స్కూల్‌కు ఎందుకు వెళు తున్నామో ఒక్కసారి ఆలోచించాల్సిన అంశమని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ కె మన్మధరావు అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నేటి విద్యా వ్యవస్థ – సవాలు అనే అంశంపై శనివారం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. తన చిన్నతనంలో తమగ్రామంలో బడి లేకపోతే పక్క ఊరెళ్లి చదువుకున్నామని, కానీ నేడు ఊళ్లో బడి ఉన్న కార్పొరేట్ స్కూలుకు ఎక్కడికో వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ బి హరిబాబు, డాక్టర్ నూకసాని సుబ్బారావు, సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు, ప్రొఫెసర్ చొప్పర బాలకోటయ్య, వి నిరూపమ పాల్గొన్నారు.

శిక్షణలో మాట్లాడుతున్న ఎఫ్‌పిఓ చిన్నయ్య

ముగిసిన శిక్షణ

ప్రజాశక్తి - వేమూరు

కొల్లూరు మండలం దోనెపూడి గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు పండించిన పంటలను క్షేత్ర పరిశీలన చేశారు. ఎఫ్‌పిఓ ఏపిఎం చిన్నయ్య ఆధ్వర్యంలో చెరుకుపల్లి మండల సమైక్య కేంద్రంలో కృషి సఖి సభ్యుల ఐదు రోజుల శిక్షణ శనివారంతో ముగించారు. జిల్లాలోని 12 మండలాల్లో సభ్యులకు ప్రకృతి వ్యవసాయంలో పెరటి తోటలు, పురుగు, తెగుళ్ల వాటి నివారణ అంశాలపై కషాయాలు తయారు చేసుకుని వినియోగించాల్సిన పద్ధతులపై మాస్టర్ ట్రైనర్లు ఎన్‌ఎఫ్‌ఎ ప్రసన్న, ఎంటి బాలపాప, ప్రసాదు, పిఆర్పి శివ నాగేశ్వరమ్మ శిక్షణ ఇచ్చారు. అనంతరం నేర్చుకున్న అంశాలపై పరీక్షలు నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. రసాయన ఎరువులు వాడకుండా ఆకులు అలములతో తయారు చేసుకునే కషాయములు వినియోగించుకోవడం వల్ల ఆరోగ్యం అంతమైన పంటలను పండించుకోవచ్చని మాస్టర్ ట్రైనర్ శివనాగేశ్వరమ్మ తెలిపారు.

నేడు రాష్ట్ర స్థాయి పోటీలు

ప్రజాశక్తి - శింగరాయకొండ

స్థానిక జివిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో మొదటి రాష్ట్రస్థాయి లాక్రోస్ క్రీడా పోటీలకు లాక్రోస్ క్రీడా శిక్షణ ఆంధ్రప్రదేశ్ లాక్రోస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోచస్ శిక్షణ శనివారం నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్ష, కార్యదర్శులు మున్ని కష్ణయ్య, సురేందర్‌రెడ్డి శిక్షణను ప్రారంభించారు. లేక్రో శిక్షణ పొందిన అప్పల నాయుడు బాలుర విభాగానికి, బాలికల విభాగానికి కవిత కోచులుగా వ్యవహరించారు. కోచ్ల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఎపి లాక్రోస్ అసోసియేషన్, ప్రకాశం జిల్లా లాక్రోస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిం చనున్నారని లాక్రోస్ ప్రకాశం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎండి అన్వర్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో సహకరించిన లాక్రోస్ అసోసియేషన్ ఏపీ ట్రెజరర్ పి సురేష్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు బి మనోహర్, పాఠశాల పిడి జంషీర్‌అహ్మద్, ప్రకాశం జిల్లా క్రీడా నైపుణ్యం కలిగిన సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్‌టి ప్రసాద్, ఎ కిరణ్‌కుమార్, పి వెంకటరావు పాల్గొన్నారు.

ఎగువపల్లె గ్రామస్తులను టిడిపిలోకి ఆహ్వానిస్తున్న ఉగ్ర

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - సిఎస్ పురం

మండలంలోని పెద్దరాజుపాలెం పంచాయతీలోని ఎగువపల్లి గ్రామం వైసిపి కుటుంబాలు టిడిపిలో చేరారు. కనిగిరిలోని అమరావతి గ్రౌండ్స్‌లో టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి వారికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామానికి చెందిన రామిశెట్టి వెలుగొండయ్య, రామిశెట్టి పవన్‌కుమార్, మానం నాగార్జున, కార్తీక్, మానం ఆది, రామిశెట్టి కృష్ణ తదితరులు టిడిపిలో చేరారు. రానున్న ఎన్నికల్లో టిడిపి విజయానికి ఐక్యంగా కృషి చేయాలని కోరారు. సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు బొమ్మనబోయిన వెంగయ్య, టిడిపి సీనియర్ నాయకులు నాగిశెట్టి చిన్నమాలకొండయ్య, రామకృష్ణంరాజు, మన్నేపల్లి శ్రీనివాసులు, దనంకుల నాగరాజు, వెంకటాద్రి, తోట చిన్న పాల్గొన్నారు.

11న ఎస్‌బిఐ ఎదుట నిరసనలు

సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎన్నికల బాండ్ల వివరాలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11న ఎస్‌బిఐల ఎదుట నిరసనలు చేపడుతున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ తెలిపారు. ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని, గత నాలుగేళ్ళలో అమ్మిన బాండ్లు, వాటిని కొన్నవారి సమస్త సమాచారాన్ని ఎన్నికల సంఘానికి ఎస్‌బిఐ అందించాలన్నారు. ఎన్నికల సంఘం వివరాలను ఈ నెల 13 లోపు బహిర్గతపరచాలని సుప్రీంకోర్టు తీర్పులో ఆదేశించిందన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడంలో ఎస్‌బిఐ విఫలమైందన్నారు. ఈ సమాచారాన్ని ఇవ్వడానికి ఎస్‌ఐకి ఇచ్చిన మూడు వారాల గడువు ముగిసిందని, ఆ వివరాలను వెల్లడించడానికి బదులు ఎస్‌బిఐ గడువు ముగుస్తున్న సమయంలో మరో 116 రోజులు అదనపు గడువు కావాలని కోర్టును ఆశ్రయించిందన్నారు. జూన్ 30 లోపు కోరిన సమాచారమంతా అందజేస్తామని తెలిపిందన్నారు. ఎన్నికలు ముగిసేవరకు ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించకుండా ఉండేందుకు పన్నాగం పన్నినట్టు స్పష్టమవుతోందన్నారు. తన కార్యకలాపాలన్నింటినీ డిజిటలైజ్ చేసిన ఎస్‌బిఐ ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలను కొద్ది రోజుల్లో పొందుపరిచి ఇవ్వలేకపోయిందంటే నమ్మశక్యంగా లేదన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన ఒత్తిళ్లతో ఎస్‌బిఐ సహించరాని ఈ వైఖరి తీసుకుందన్నారు. ఇప్పటికైనా ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలన్నీ ఎస్‌బిఐ అందచేసేలా సుప్రీంకోర్టు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్‌బిఐ వైఖరిని నిరసిస్తూ వెంటనే ఎన్నికల బాండ్ల వివరాలు ప్రకటించాలని కోరుతూ ఈ నెల 11న ఎస్‌బిఐ బ్రాంచీల వద్ద నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని, పార్టీ శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

అనర్హులకూ ఇళ్లపట్టాలిచ్చారు..

- బహిరంగ చర్చకు సిద్ధమా ! - బాలినేనికి దామచర్ల సవాల్

మాట్లాడుతున్న దామచర్ల

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరంలో అనర్హులకూ ఇళ్ల పట్టాలు ఇచ్చారని, వీటిపై బహిరంగ సిద్ధమా.? అని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డికి టిడిపి రాష్ట్ర ఉపాధ్య క్షులు దామచర్ల జనార్ధనరావు సవాల్ విసిరారు. స్థానిక టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో జనసేన నాయ కులతో కలిసి ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధనరావు మాట్లా డుతూ ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రజలను మభ్యపెట్టి మాయమాటలు చెబుతున్నారన్నారు. ఇళ్ల పట్టాలు ఆపాలని కోరుతూ వైసిపి నాయకుడు కేసు వేశాడని, ప్రెస్‌మీట్ పెట్టి ఎందుకు కేసు వేశాడో చెప్పాడన్నారు. ప్రస్తుతం లబ్ధిదారులకు ఇస్తున్న సెంటు భూమి ధర రూ.60 వేలు ఉందన్నారు. అయితే బాలినేని సెంటు ధర 6 లక్షలు ఉందని, ఇల్లు కడితే రూ.10 లక్షలకు చేరుతుందని ప్రజలకు మాయమాటలు చెప్పటం మానుకోవాలన్నారు. గత టిడిపి హయాంలో టిడ్కో ఇళ్లను 80 శాతం నిర్మిస్తే ఐదేళ్ల కాలంలో మిగిలిన 20 శాతం పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. ఇళ్ళపై బ్యాంకు రుణాలు తీసుకున్నందుకు లబ్ధిదారులు వడ్డీలు కట్టలేక అల్లాడిపోతున్నారన్నారు. ఇటీవల ఇచ్చిన ఇంటి పట్టాల పంపిణీలో పారదర్శకత లేదని, అనర్హులకు పట్టాలు పం పిణీ చేస్తున్నారన్నారు. ఓ విఆర్ఒ భార్యకు ఇంటి స్థలం ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన ఇళ్ల పట్టాలు, ఇళ్ల నిర్మాణ హామీ పత్రాలలో కొన్ని చోట్ల తహశీల్దార్ డిజిటల్ సంతకం, మరికొన్నింటిలో తహశీల్దార్ మాన్యువల్ సంతకం ఉండటం ఏమిటని ప్రశ్నిం చారు. ఇళ్లపట్టాల పంపిణీ లోపాలపై చర్చకు ఎమ్మెల్యే బాలినేని తన ఇంటికి వచ్చినా, లేకపోతే తనను ఆయన ఇంటికి రమన్నా ఒకేనని తెలిపారు. సమావేశంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ పాల్గొన్నారు.

సాగునీటి కోసం పాట్లు

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఆరుతడి పంటల కింద మిరప, పొగాకు, శనగ సాగు చేసిన రైతులు అనావృష్టి కారణంగా సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. గత డిసెంబరు మొదటి వారంతో సంభవించిన తుపాను కారణంగా రైతులు భారీగా పంటలను నష్టపోయారు. మళ్లీ మిరప, పొగాకు పంట సాగు చేశారు. శనగ సాగుకు అంతగా నీటి అవసరం లేదు గానీ మిరప, పొగాకు సాగుకు అరుతడి కింద నీరు అవసరం. ప్రస్తుతం మిరప, పొగాకు చేతికందే స్థితిలో ఆరుతడులకు కూడా నీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. నీరు లేక పొలాలు నెర్రెలిస్తున్నాయి. గడచిన మూడు నెలలుగా వర్షాలు పడక, కొమ్మమూరు కాలువ ద్వారా నీరు రాక రైతులు తమ పంటలను రక్షించుకునేందుకు అవస్థలు పడుతున్నారు. అధిక వ్యయప్రయాసలతో దూరప్రాంతాల నుంచి టాంకర్ల ద్వారా సాగునీరు తెప్పించుకొని పంటలను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రకృతి అనుకూలించక పోవడంతో ప్రభుత్వం ముందు చూపుతో వ్యవహరించని కారణంగా రైతులు ఇక్కట్లు పడుతున్నారు. సాగు వ్యయం మూడింతలుగా పెరుగుతోంది. ప్రభుత్వం రైతుల సాగునీటి అవసరాలు గుర్తించి వారిని ఆదుకోవాల్సి ఉంది.

జిల్లాలో గ్రానైట్ పరిశ్రమ సంక్షోభంలో ఉంది. ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకపోతే పరిశ్రమలు మూసివేయటం తప్ప మరో మార్గం లేదని పరిశ్రమల యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంక్షోభం కారణంగా వేలాది మంది ఈ రంగంలో ఉన్న వేలాది కార్మికులు పనులు కోల్పోతున్నారు. కరోనా తర్వాతి కాలంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో గ్రానైట్ పరిశ్రమల నిర్వహణ పెనుభారంగా మారింది. విద్యుత్ బిల్లులు కట్టే పరిస్థితి లేదు. ప్రభుత్వం ఇటీవల జరిపిన భూసర్వేలో భాగంగా హద్దురాళ్లు పెద్ద మొత్తంలో అవసరమని చెప్పడం జరిగింది. పరిశ్రమల యజమానుల నుండి సుమారు రూ.60 కోట్లు విలువ చేసే కొన్ని లక్షల సర్వే రాళ్లను అధికారులు కట్ చేయించి,, వాటిలో కొంత భాగాన్ని తీసుకెళ్లారు. మిగతా రాళ్లను నేటి వరకు తీసుకోకపోవడంతో గ్రానైట్ పరిశ్రమల వద్ద నిల్వలు పేరుకుపోయి యజమానులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. గ్రానైట్ పరిశ్రమలకు పెనుభారంగా మారిన విద్యుత్ బిల్లులను అధికారంలోకి వచ్చిన వెంటనే తగ్గించి అమలు చేస్తామన్నారు. అది ఆచరణకు నోచుకోలేదు. గ్రానైట్ పరిశ్రమలకు రావలసిన సబ్సిడీలు ప్రభుత్వం మంజూరు చేయకపోవడంతో పరిశ్రమలు నడపలేక, పనిచేస్తున్న కార్మికులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వం గ్రానైట్ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సి ఉంది.

ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంత రైతాంగం ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న వెలిగొండ ప్రాజెక్టును సీఎం జగన్ జాతికి అంకితం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా 30 మండలాల్లో 15.25 లక్షల మంది తాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని నాలుగు లక్షలా 47 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని ప్రభుత్వం చెబుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి వెలిగొండ ప్రాజెక్టులో అంతర్భాగమైన నల్లమల సాగర్‌కు కృష్ణా జలాలను తరలించేందుకు వీలుగా మొదటి టన్నెల్ 2021, జనవరి 13 నాటికి పూర్తయ్యింది. రెండో టన్నెల్ తవ్వకం పనులను ఈ ఏడాది జనవరి 21 నాటికి పూర్తిచేశారు. వెలిగొండ ప్రాజెక్టులో భాగంగా ఆసియాలోనే అత్యంత పొడవైన సొరంగాలను పూర్తి చేశారు. నిర్వాసితులకు న్యాయం చేయకుండా వెలుగొండ ప్రాజెక్ట్ ప్రారంభించడం సరికాదని వామపక్షాలు విమర్శిస్తున్నాయి. వెలిగొండ ప్రాజెక్ట్ పరిధిలోని నిర్వాసితులకు పునరావాసం కల్పించి ప్రాజెక్టును ప్రారంభించాలని కోరుతున్నాయి.

అద్దంకి నియోజకవర్గంలోని కొరిశపాడు మండలం పి.గుడిపాడు వద్ద సిద్ధం సభ జరగనుంది. సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హాజరు కానున్న నేపథ్యంలో పోలీస్ అధికారులు భద్రత పరమైన చర్యలు చేపట్టారు. సిద్ధం సభకు సుమారు 15 లక్షల మంది ప్రజలు వచ్చే అవకాశం ఉందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. వాహనాల పార్కింగ్‌కు సుమారు 338 ఎకరాలను సిద్ధం చేశారు.

వచ్చే నెలలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం సన్నద్ధమైంది. ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలకు మించి 20 శాతం అదనంగా ఈవీఎం యంత్రాలు సమకూర్చుకోవడం జరిగింది. ఈ మేరకు 120 శాతంగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్స్ ఏర్పాటు చేశారు. ఎన్నికల విధుల్లో ఉండే ఉద్యోగులకు ఈవీఎం యంత్రాల నిర్వహణపై శిక్షణ ఇస్తున్నారు.

- ప్రజాశక్తి, బాపట్ల జిల్లా

దర్శిని గెలిపించి కానుకగా ఇస్తాం..

టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గోరంట్ల

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రవికుమార్

దర్శి నియోజకవర్గంలో టిడిపి- జనసేన అభ్యర్థి గెలుపునకు శాయశక్తులా కృషి చేస్తానని, అభ్యర్థిని గెలిపించి చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌కు కానుకగా ఇస్తామని ఆ నియోజకవర్గ ఇన్ ఛార్జి, శ్రీ హర్షిణి విద్యాసంస్థల అధినేత గోరంట్ల రవికుమార్ తెలిపారు. స్థానిక ఏడుగుండ్లపాడు శ్రీ హర్షిణి కళాశాలలో శనివారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలో తాను చేస్తున్న కార్యక్రమాలను చూసిన టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జిగా నియమించారన్నారు. కొత్త- పాత కలయిక నేపథ్యం లో దర్శిలో టిడిపి-జనసేన పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. దర్శి నియోజకవర్గంలోని టిడిపి, జనసేన పార్టీ నాయకులను సమన్వయం చేసుకుంటూ ముందుకెళతానన్నారు. దర్శిలో టిడిపి కార్యాలయం ఉందని, కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించేందుకు మరో రెండు ఇళ్లు బాడుగకు తీసుకున్నామన్నారు. ఎన్నికలు ముగిసే వరకు తాను అందుబాటులో ఉంటానని, మరో రెండు రోజులలో ప్రణాళికను సిద్ధం చేసుకొని నియోజకవర్గంలోని అన్ని మండలాలు, ఇంటింటికి వెళ్లి వైసిపి అవినీతి, అక్రమాలను ప్రజలకు వివరిస్తామన్నారు. రానున్న ఎన్నికలలో దర్శి నియోజకవర్గం లోని టిడిపి నాయకులు, కార్యకర్తలు అందరూ కలసి కట్టుగా పనిచేయాలని సూచించారు. టిడిపి దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఎన్నికైన గోరంట్ల రవికుమార్‌ను పలువురు టిడిపి నేతలు, అధ్యాపకులు ఘనంగా సత్కరించారు.

రైతుల గోడు పట్టని ప్రభుత్వం..

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి

ప్రజాశక్తి బాపట్ల

పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక, సకాలంలో సాగునీరు అందక రైతులు అనేక సమస్యలపై ఉద్యమిస్తున్నారని, కర్షకుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వాలకు అన్నదాతలే బుద్ధి చెబుతారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి అన్నారు. శనివారం ఆమె బాపట్ల పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. బాపట్ల జిల్లాలో ప్రధానంగా కాల్వ చివరి భూములకు సాగునీరు అందక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఎండుతున్న పంటలను కాపాడుకునేందుకు సాగునీరు సత్వరమే విడుదల చేయాలన్నారు. దుగ్గిరాలలో పసుపు గిడ్డంగిలో అగ్ని ప్రమాదానికి గురై పసుపు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లింపులో గిడ్డంగి యజమాని పట్టించుకోవడం లేదన్నారు. నష్టపోయిన పసుపు రైతులకు గిడ్డంగి యజమాని ద్వారా నష్టపరిహారం చెల్లించే దిశగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

సిద్ధం పేరుతో ప్రయాణికులకు ఇబ్బందులు

వైసీపీ ప్రభుత్వం సిద్ధం సభకు ప్రభుత్వం సిద్ధమైందని, సిద్ధం సభకు ప్రజలను తరలించేందుకు ఆర్టీసీ బస్సులు పెద్ద సంఖ్యలో వినియోగించడంతో ప్రయాణికులు అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. ప్రభుత్వం ప్రచారం పేరుతో ఆర్టీసీ బస్సులను వినియోగిస్తూ.. ఆర్టీసీకి ఎప్పటికప్పుడు డబ్బులు చెల్లిస్తుందా లేదా అని ఆమె ప్రశ్నించారు. సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి మజుందార్, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు టి.కష్ణమోహన్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్క పోలీసు అధికారీ

సమర్ధవంతంగా విధులు నిర్వహించాలి

ఐజి పాల్ రాజు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రతి ఒక్క పోలీసు అధికారి, సిబ్బంది వారి వారి విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని గుంటూరు సౌత్ కోస్టల్ జోన్ ఐజి పాల్ రాజు సూచించారు. మార్చి 9న శనివారం సాయంత్రం బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌తో కలిసి మేదరమెట్ల పట్టణంలోని ఎల్ఎస్ కళ్యాణమండపంలో సిద్ధం సభ బందోబస్తు విధులను నిర్వహించడానికి వచ్చిన ఎస్ఐ ఆపై స్థాయి పోలీస్ అధికారులకు బ్రీఫింగ్ నిర్వహించారు. హెలిప్యాడ్, సభావేదిక, ర్యాంప్ కు ఇరువైపులా, గ్యాలరీలలో, పార్కింగ్ ప్రదేశాలలో, ట్రాఫిక్ డైవర్షన్ చేసే ప్రదేశాలలో, చెకింగ్ పాయింట్ లలో, ఇతర సెక్టార్ లలో విధులు

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఐజి పాల్ రాజు

నిర్వహించనున్న పోలీస్ అధికారులకు వారు నిర్వహించవలసిన విధులను గురించి క్షుణ్ణంగా వివరించారు. ఐజి మాట్లాడుతూ సిద్ధం సభకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విచ్చేయనున్న నేపథ్యంలో పటిష్ఠమైన భద్రత చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనికీ చేసిన తర్వాతనే సభ వేదిక వద్దకు గాని, గ్యాలరీలలోకి గాని, హెలిప్యాడ్ వద్దకు గాని అనుమతించాలన్నారు. ఏదైనా అవాంఛనీయ ఘటన చోటుచేసుకున్న, చోటు చేసుకునే అవకాశం ఉన్న వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందజేయాలన్నారు. ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున బందోబస్తు విధులు నిర్వహించడానికి వచ్చిన పోలీస్ సిబ్బందికి ఎప్పటికప్పుడు త్రాగు నీరు అందించాలని ఐజి గారు పోలీస్ అధికారులకు సూచించారు. బ్రీఫింగ్‌లో అడ్మిన్ ఐజి ఎం.రవీంద్రనాథ్ బాబు, గుంటూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ప్రకాశం జిల్లా ఎస్పీ పి. పరమేశ్వరరెడ్డి, నెల్లూరు జిల్లా యస్.పి. డా.కె.తిరుమలేశ్వరరెడ్డి, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.